Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 224 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం12-09-2025 పేజీలు : 12 వెల : 2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

# కుండపోత

హైదరాబాద్ : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం మెదక్, నిజామాబాద్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో కుండపోతవర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మెదక్ జిల్లాలో వ ర్షం బీభత్సం సృష్టిస్తోంది. 4 గంటల వ్యవధిలో 17 సెంటీమీటర్ల అతి భారీ వర్షం కురిసింది. ఆర్డీఓ కార్యాల యం వద్ద 176 మిల్లీమీటర్ల వర్షపా తం నమోదవగా రాజ్‌పల్లిలో 132 మి ల్లీమీటర్లు మేర కురిసింది. అటు కు ల్చారం, పాతూర్, హవేలీఘన్‌పూర్, ఎల్దుర్తి, రామాయంపేట్‌లో భారీ వర్షపాతం నమోదు అయింది. ఈ నేపథ్యంలో మెదక్‌లో వర్షప్రభావం తీవ్రం గా కనిపించింది. మెదక్ పట్టణం లో అతి భారీ వర్షం కురవడంతో పట్టణంలోని రోడ్లు అన్నీ చెరువులను తలపిస్తూ జలమయం అయ్యాయి. వాహనదారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బం ది పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోకి భారీ గా వరద నీరు చేరింది. మెదక్‌లోని గాంధీనగర్ కాలనీ, సాయినగర్ కాల నీ వెంకట్రావు నగర్ కాలనీ, ఫతే నహ ర్ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

పలుఇళ్లల్లోకి, వ్యాపార సముదాయాల్లోకి వరద నీరు చేరింది. భారీ వర్షం కారణంగా పలు దుకాణ సముదాయాల ముందు ఉంచినవాహనాలు నీట మునిగాయి. రాందాస్ చౌరస్తా వ ద్ద డివైడర్‌ను జేసీబీ సహాయంతో ము న్సిపాలిటీ సిబ్బంది కూలగొట్టడం తో వరద నీరు బయటకు వెళ్తోంది. మె దక్‌లోని బాలికల కళాశాలను వరద నీ రు ముంచెత్తడంతో మోకాళ్ల లోతు నీళ్ల నుంచి లెక్చరర్ల సహాయంతో విద్యార్థు లు బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని కుల్చారంలో 8.7 సెంటీమీటర్లు, పాతూర్‌లో 8.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది. హవేలీఘన్‌పూర్ మండలం నాగపూర్‌లో 6.4, ఎల్దుర్తి మండలం దామరంచలో 5.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక హైదరాబాద్ %-% మెదక్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తోంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.నిజామాబాద్ జిల్లా



బోధన్ నియోజకవర్గ వ్యాప్తంగా మోస్తారు వర్షం కురిసింది. గురువారం వేకువజాము నుంచి నియోజకవర్గంలోని బోధన్‌తో పాటు ఎడపల్లి, రెంజల్ మండలాలలో మోస్తారు వర్షం కురిసింది. తేలికపాటి వర్షం కురవడంతో

వాతావరణం చల్లగా మారింది.జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. మొత్తం 445.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సగటు వర్షపాతం 34.2 మిల్లి మీటర్లుగా ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కాలూరు , తిమ్మనాదొడ్డిలో 70.5 మి.మీ , ధరూర్లో 4.8 మి.మీ, ,గద్వాల్లో 1.7 మి.మీ, ఇటిక్యాల్లో 17.7 మి.మీ , మల్దకల్లో 21.7 మి.మీల వర్షం కురిసిందని వివరించారు. ఘట్టులో 87.5 మి.మీ,ఐజాలో 52.5 మి.మీ ,రజోలిలో 62.8 , వడ్డేపల్లెలో 46.9 , మనోపాడ్లో 32.1 , ఉండవెల్లిలో 14.2 , అలంపూర్లో 22.9 , ఎర్రవల్లిలో 9.7 మి.మీ వర్షపాతం నమోదయ్యిందని పేర్కొన్నారు.కొనసాగుతున్న రుతుపవన ద్రోణి..రాష్ట్రంలో ఆగ్నేయ దిశలో తూర్పు బంగాళాఖాతంలో రుతువన ద్రోణి కొనసాగుతుందని, దీంతో

మిగతా 2లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

హైదరాబాద్/చర్ల : మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లా గరియాబాద్‌లో పోలీ స్ బలగాలకు, మావోయిస్టులకు జరిగిన ఎన్ కౌంటర్ లో పది మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయి స్టు కేంద్ర కమిటీ సభ్యుడు, మనోజ్ కూడా అలియాస్ మోడెం బాలకృష్ణ తో పాటు ఒరిస్సా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ అలియాస్ పాండు మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో వరంగల్ ఘన్‌పూర్‌కు చెందిన మ నోజ్ మృతి చెందినట్లు బలాగాలు గుర్తించాయి. మనోజ్‌ను బాలన్న, రామ చందర్, భాస్కర్ అనే పలు పేర్లతో పిలుస్తారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న మనోజ్‌పై రూ.2 కోట్ల వరకు రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మనోజ్ చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.కేంద్ర కమిటీలో కీలక సభ్యుడైన మనోజ్ మృతితో మావోయిస్టుల కు పెద్ద ఎదురుదెబ్బ

మిగతా 2లో



## మోహన్ భగవత్‌కు 75 ఏండ్లు.. ప్రత్యేక వ్యాసంతో మోడీ విషెస్

న్యూఢిల్లీ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన సంచాలకులు మోహన్ భగవత్ గురువారంతో తమ 75వ సంవత్సరంలోకి ప్రవేశించారు. అత్యంత ప్రధానమైన ఈ హిందూత్వ సంస్థ సారధ్య బాధ్యతల్లో ఉన్న భగవత్‌కు ప్రధాని నరేంద్ర మోడీ , అధికార ఎన్‌డిఎ భాగస్వామ్యపక్షాల నేతలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సర్‌సంఘ్‌చాలక్‌గా ఆర్ఎస్ఎస్ సారధ్య బాధ్యతల్లోని వారిని వ్యవహరిస్తారు. ఆయన నాయకత్వ పటిమను ప్రధాని మోడీ ప్రశంసించారు. ప్రత్యేకంగా ఆయన కార్యదక్షతను కొనియాడుతూ ప్రధాని పేరిట వెలువడ్డ

మిగతా 2లో

## దేశానికి సీడ్‌హబ్



హైదరాబాద్: దేశానికి సీడ్ హబ్ గా రాష్ట్రం నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియా, ఆఫ్రికా సీడ్ సమ్మిట్ 2025లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ అవసరాల్లో 60 శాతం విత్తనాలను రాష్ట్రం నుంచే సరఫరా చేయడమే కాకుండా, 20కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. రాష్ట్ర విత్తన ఉత్పత్తి సామర్థ్యాన్ని మంత్రి వివరించారు. వెయ్యికి పైగా విత్తన కంపెనీలు, ఆధునిక పరిశోధన, ప్రాసెసిం గ్, నిల్వ సదుపాయాలతో పాటు కఠినమైన నా ణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల తెలంగాణ విత్తనాలకు గ్లోబల్ గుర్తింపు లభించిందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో అమలు

మిగతా 2లో



## అటవీ సిబ్బందికి పోలీసుల ప్రయోజనాలు

హైదరాబాద్ పోలీసులకు అందే ప్రయోజనాలన్నీ అటవీ సిబ్బందికి వర్తింపజేస్తామని రాష్ట్ర అటవీ శాఖ శాఖ మంత్రి కొం డా సురేఖ అన్నారు. అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు. ఇకపై ప్రతిభావంతులైన ఫ్రంట్‌లైన్ అధికారులకు ఏటా రూ. 10 వే లు నగదు పురస్కారం అందిస్తామని మంత్రి ప్రకటించారు. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పిం చిన అమరుల త్యాగాలు వృధా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని ఆమె గు ర్తు చేశారు. గురువారం నగరంలోన నెహ్రూ జూలాజికల్ పార్కు ఆవరణలోని అమరవీరుల విగ్రహం వద్ద నిర్వహించిన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ డాక్టర్ జితేందర్, రాష్ట్ర అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మ ద్ నదీమ్, రాష్ట్ర అటవీ ప్రధాన అధికారి డాక్టర్ సువర్ణలతో కలసి పాల్గొ ని స్మారక చిహ్నం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు

మిగతా 2లో



## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు ఊరట

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్లు ముందుగానే ఓటర్ల జాబితాలో తన పేరు చేర్చుకున్నారని ఆరోపిస్తూ, ఆమె చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు గురువారం కొట్టివేసింది. అదనపు ప్రధాన న్యాయమూర్తి మెజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా ఆ పిటిషన్‌ను కొట్టేశారు. ఫిర్యాదుదారు వికార్ త్రిపాఠి తరఫున సెప్టెంబర్ 10న హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదిస్తూ 1980 జనవరిలో సోనియా గాంధీ భారత పౌరురాలు కాకుండానే ఆమె పేరును న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటరుగా నమోదుచేసుకున్నారని తెలిపారు.

భారత పౌరురాలు అనిపించుకునేందుకు ముందు ఆమె దేశ నివాసి అయి ఉండాలి. అందుకు రేషన్ కార్డు, పాస్‌పోర్టు ఉండాలి అని వాదించారు. తప్పును గుర్తించిన ఎన్నికల సంఘం ఆమె పేరును తర్వాత ఎన్నికల జాబితాను తొలగించింది. ఢిల్లీ నియోజకవర్గంలో సోనియాగాంధీని ఓటరుగా 1980లో చేర్చి, 1982లో తొలగించి, మళ్లీ 1983లో తిరిగి చేర్చారని నారంగ్ తెలిపారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 175(4) సెక్షన్ కింద ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోనియా గాంధీ 1983లో భారతీయ పౌరురాలయినప్పుడు 1980లో ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఎలా చేర్చారో పోలీసులు దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. ఏదో ఫోర్జరీ, మోసం జరిగి ఉంటుందని తెలిపారు.



## నేపాల్ జైలులో 8 మంది ఖైదీల మృతి..15 వేల మంది పరారీ

ఖాట్మండూ: నేపాల్‌లో జెన్‌జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరా చేసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్నట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం మాదేష్ ప్రావిన్స్‌లో రమేచాప్ జిల్లా జైలు గోడలను గ్యాస్ సిలిండర్‌తో పేల్చి పరారవ్వడానికి ప్రయత్నించిన ఖైదీలను నివారించడానికి భద్రతా సిబ్బంది జరిపిన కాల్పుల్లో ముగ్గురు ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఖైదీల మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది.13 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని రమేచాప్ జిల్లా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. గురువారం జైలు గేటు తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్ కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించడానికి ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయన్నారు. యువ నిరసనకారులు అనేక జైళ్ల సౌకర్యాలపై దాడి చేసినప్పుడు జైళ్లు గోడలు పగుల గొట్టడం ప్రారంభమైంది.ఈ హింసాకాండ మంగళవారం ప్రారంభమైన తరువాత దాదాపు 24 జైళ్ల నుంచి 15,000 మంది ఖైదీలు పరారయ్యారని తెలుస్తోంది. కేవలం స్వల్ప సంఖ్యలోనే ఖైదీలు తిరిగి రావడం లేదా అరెస్టు కావడం జరిగింది. గండకి ప్రావిన్స్‌లో కస్కి జిల్లా జైలు నుంచి 773 మంది ఖైదీలు పరారయ్యారు. వీరిలో 13 మంది భారతీయులు కాగా, నలుగురు విదేశీయులని జైలర్

## గొర్రెల స్కామ్‌లో బాధితులకు ఇడి నోటీసులు



# కుండపోత

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శుక్రవారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, మహబూబాబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో మూడు రోజులు పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది.ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనంలోని పురాతన గది పై కప్పు కూలింది. గురువారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న కలెక్టర్ వెనుక భాగం కూలిపోయింది. అతి పురాతన నిజాం కాలం నాటి భవనం ఉండడం వల్ల కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేక పోవడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. జిల్లా పాలనాధికారి ఉండే, జిల్లాకు సంబంధించి వివిధ రికార్డులు భద్ర పరిచే కార్యాలయాన్ని పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. దీనికి అధికారుల నిర్లక్ష్యమని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టి లో పెట్టుకుని పాత భావననికి మరమ్మతులు చేయించకపోవడం కొసమెరుపు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపధ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్,పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

తగిలింది. 10 మంది మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయాని గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా తెలిపారు. ఉదయం నుండి భద్రతా దళాలు మావోయి స్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. థానా మెయిన్‌పూర్ ప్రాంతంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గరియాబంద్ ఇ30, ఎస్‌టిఎఫ్, కోబ్రా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మొదలుపట్టాయి. ఇప్పటివరకు 10 మంది మృతదేహాలను ఆటోమేటిక్ ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మృతుల్లో ఎవరెవరు ఉన్నారనేది అధికారికంగా ఇంకా నిర్ధారించలేదు. గరియాబంద్ జిల్లా ఎస్‌పిన నిఖిల్ రఖేచా ప్రకారం, ఈ ఎన్‌కౌంటర్ గురువారం ఉదయం నుంచి మైన్‌పూర్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో జరిగింది. మావోయిస్టులు ఈ ప్రాంతంలో ఉన్నారని నిర్దిష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఈ-30 యూనిట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్), కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ ఆపరేషన్ బుధవారం రాత్రి నుంచి ప్రారంభమై గురువారం ఉదయం తీవ్రమైన కాల్పులతో ఉధృతమైంది. 'ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా బలగాలు మావోయిస్టులతో భీకర కాల్పులు జరిపాయి. ఇప్పటివరకు 10 మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాము, పలు ఆటోమేటిక్ ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నాము,' అని బలగాల ఉన్నతాధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాల్లో ఎకె-47లు, ఇన్సాస్ రైఫిల్స్, ఎస్-ఎల్ఆర్‌లులు, ఇతర ఆధునిక ఆయుధాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మావోయిస్టు సీనియర్ కమాండర్ మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ ఈ ప్రాంతంలో ఉన్నాడని నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. ఆయన సారథ్యంలో ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు ఊపందుకున్నాయని ఇంటెలిజెన్స్ రిపోర్టులు సూచించాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో అతనితో పాటు ఒడిశా స్టేట్ కమిటీ సభ్యుడు ప్రమోద్ అలియాస్ పాండు కూడా మృతి చెందినట్లు అనధికారిక సమాచారం ఉంది, అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా రాలేదు.అయితే భద్రతా సిబ్బంది, మావోయి స్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎదురు కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముం దని తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు కార్యకలాపాలను అరికట్టడానికి భద్రతా బలగాలు చేస్తున్న ప్రయత్నంలో మరో ముందడుగు. 2025లో ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 225 మంది మావోయిస్టులు వివిధ ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందినట్లు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి, ఇందులో బస్తర్ డివిజన్‌లో 208 మంది ఉన్నారు. ఇదిలా ఉంటే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పార్తాపూర్ ప్రాంతంలో మావోయిస్టులుకు పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ ఐకె ఎల్లిసెల ధృవీకరించారు.పార్తాపూర్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్నా పక్కా సమాచారంతో అడవులను జల్లెడ పడుతున్న బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని ఈ క్రమంలో ఓ మావోయిస్టు హతమైనట్లు స్పష్టం చేశారు..

# దేశానికి సీడ్‌హబ్

చేస్తున్న రైతు భరోసా (పంటలకు పెట్టుబడి మద్దతు) విధానాన్ని వివరించారు. రైతుల ఖాతాలో నేరుగా సబ్సిడీ జమ చేయడం ద్వారా, రైతు తనకు నచ్చిన నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ విధానంతో పారదర్శకత పెరిగి, రైతును శక్తివంతంగా మార్చడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఆఫ్రికా దే శాలు ఇలాంటి విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే, నాణ్యమైన విత్తనాల వినియోగం పెరిగి ఉత్పాదకత, ఆహార భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఈ సమ్మి ట్ భారత్,- ఆఫ్రికా దేశాల మధ్య వ్యవసాయరంగంలో సంబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తోందని ఆకాంక్షించారు. ఈ సమ్మిట్ కేవ లం వాణిజ్యంపై కాకుండా, సీడ్ డిప్లొమసీ ద్వా రా విశ్వాసాన్ని పెంపొందించడం, శాస్త్ర పరిజ్ఞా నం పంచుకోవడం, సుస్థిరమైన వ్యవసాయం న కు భవిష్యత్తులో పరస్పరం కలిసి పనిచేయడం కో సం ఒక వారధిగా నిలుస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. భారతదేశం గ్రీన్ రివల్యూషన్ ద్వా రా ప్రపంచంలోనే తొలిసారిగా ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించిందన్నారు. నాణ్యమైన విత్తనంతోనే ఈ విజయం సాధ్యమయిందని,నాణ్యమైన విత్తనమే లేకపోతే పంట లేదని, రైతు ప్రగతి సాధ్యం కాదన్నారు. ఆఫ్రికా ఖండం లో ప్రధానంగా మొక్కజొన్న, జొన్న, సజ్జ వంటి పంటలు పండుతున్నప్పటికీ, అనేక మంది రైతులు ఇప్పటికీ వాళ్లు దాచుకున్న పంటలో కొంత ధాన్యాన్ని విత్తనముగా వాడుతున్నారని, ఇది ఉత్పాదకతను తగ్గించే అంశమని తెలిపారు. ఆఫ్రికా దేశాలకు సస్యశ్యామలమైన నేలలు, అనుకూల వాతావరణం ఉన్నందున సరైన సమయంలో సరైన విత్తనం అక్కడ రైతులకు అందించడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ఆఫ్రికా విత్తన మార్కెట్ విలువ దాదాపు 3.99 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. భారత్, -ఆఫ్రికా భాగస్వామ్యంతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, రైతులు, పరిశోధకులు, విత్తన సంస్థలు కలిసి అధికంగా లాభపడవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు.

# అటవీ సిబ్బందికి పోలీసుల ప్రయోజనాలు

అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొం డా సురేఖ మాట్లాడుతూ విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని సూచించారు. విధి ని ర్వహణలో 1984వ సంవత్సరం నుండి ఇప్పటివరకు తెలంగాణ రా ష్ట్రంలో 22 మంది తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు ప్ర భుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అటవీ సంపదను రక్షించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటవీ శాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఆ కార్యక్రమంలో చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎలుసింగ్ మేరు, పిసిపిఎఫ్ జౌహరి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, సౌత్ జోన్ డిసిపి స్నేహామెహరా, అడిషనల్ పిసిపిఎఫ్ లు సి. శరవనణ్, , ప్రియాంకవర్గీస్, జూపార్కుల డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరెమత్, క్యూరేటర్ జె. వసంత, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ లు యన్. క్షితిజ, డాక్టర్ జి. రామలింగం, జిహెచ్ఎంసి అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ వివిఎల్. సుభద్రాదేవి, జూపార్క్ డిప్యూటీ డైరెక్టర్ (వెట్) డా.ఎం.ఎ. హకీమ్, డిప్యూటీ క్యురేటర్ మల్ దొడ్డి బర్నోబా, అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) శ్రీనివాస్ , మాజీ క్యూరేటర్ లు ఎ. శంకరణ్, రాజశేఖర్, మాజీ డిప్యూటీ క్యూరేటర్ ఎ. నాగమణి, అసిస్టెంట్ క్యూరేటర్లు నాజియా తబుసుమ్, ఎన్.లక్ష్మణ్, డిఆర్ఓలు మాదవీలత,కరుణాకర్, ఎఫ్ఎస్ఓలు వెంకట్ రావు, మంజుల, పిఆర్ ఓ హనీఫ్ ఉల్లా, జడ్ఈఓ దీపక్,జూ పరిపాలన విభాగం అధికారులు ఖుద్దుస్, పిఎస్ ఎన్ శ్రీనివాస్, లీయాకత్ హుస్సేన్ , జూ సార్జెంట్ ఎం.ఎ. రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ జైలులో 8 మంది ఖైదీల మృతి..15 వేల మంది పరారీ

రాజేంద్రశర్మ వెల్లడించారు. అన్ని ప్రావిన్సుల జైళ్ల నుంచి ఎంతమంది పారిపోయారో ఇంకా డిపార్టుమెంట్ ఆఫ్ ప్రిజన్ మేనేజ్‌మెంట్ వివరాలు సేకరిస్తోంది. నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీస్ దళం, నేపాల్ పోలీస్ దేశం అంతా ఖైదీల కోసం గాలిస్తున్నారు. వీలైనంతవరకు వేగంగా వారిని తిరిగి అరెస్టు చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నామని డైరెక్టర్ జనరల్ లీలా ప్రసాద్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నౌబస్తా రీజినల్ జైలు లోని నౌబస్తా సంస్కరణ గృహం వద్ద బాలనేరస్థులకు, భద్రతా బలగాలకు జరిగిన ఘర్షణలో ఐదుగురు బాలనేరస్తులు చనిపోయారు. ఈ సంఘటనలో మరో నలుగురు తీవ్రంగాగాయపడ్డారు.బాలనేరస్తులు భద్రతా సిబ్బంది నుంచి ఆయుధాలను కాజేయడానికి ప్రయత్నించగా పోలీస్ కాల్పులు జరిపారని నౌబస్తా బాలనేరస్తుల సంస్కరణ గృహం అధికారి చెప్పారు. ముఖ్యమై జైళ్ల నుంచి పరారైన ఖైదీల వివరాలకు సంబంధించి బాంకే జువెనైల్ రిఫార్మ్ సెంటర్ నుంచి 122 మంది, బాంకే జిల్లా జైలు నుంచి 436,సుంధర లోని ఖాట్మండూ వాలీ సెంట్రల్ జైలు నుంచి 3300 మంది, లలిత్‌పూర్ లోని నక్కు జైలు నుంచి 1400 మంది, డిల్లీ బజార్ జైలు నుంచి 1100 మంది ఖైదీలు పరారయ్యారని తేలింది.ఇవి కాక మహోత్తరి లోని జలేశ్వర్ జైలు నుంచి 575 మంది, సున్సారీ లోని ఝుంకా జైలు నుంచి 1575, చిట్వాన్ నుంచి 700 మంది, కపిలవాస్తు జిల్లా జైలు నుంచి 459 మంది,కైలాలి జైలు నుంచి 612 మంది, కాంచన్‌పూర్ జైలు నుంచి 478 మంది, సింధూళి జైలు నుంచి 500 మంది, ఖైదీలు పరారయ్యారని వార్తా పత్రిక కథనం వెలువడింది.భారత్ నేపాల్ సరిహద్దు వద్ద గస్తీ కాస్తున్న భారత పారామిలిటరీ దళం సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బి) అంతర్జాతీయ సరిహద్దుతోపాటు వివిధ ప్రాంతాల్లో దాదాపు 60 మందిని పట్టుకుంది. వీరిలో చాలామంది నేపాలీయులే. వీరు నేపాల్ జైళ్ల నుంచి పారిపోయి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ సరిహద్దుల వద్ద వీరిని పట్టుకున్నట్టు అధికారులు తెలిపారు. వీరిని సంబంధిత రాష్ట్రాల పోలీసులకు అప్పగించి విచారించనున్నట్టు తెలిపారు. పట్టుబడిన ముగ్గురిలో ఇద్దరు తాము భారతీయులమే అని చెప్పారు. అయితే ఇది ఎంతవరకు నిజమో పరిశీలించవలసి ఉంది. ఇదిలా ఉండగా నేపాల్‌భారత్ సరిహద్దులోని రౌతాహత్ జిల్లా గౌర్ జైలును పగుల గొట్టి సరిహద్దును దాటుతున్న 13 మంది ఖైదీలను భారత్ నేపాల్ సరిహద్దుకు కాపలాగా ఉన్న భారత పారామిలిటరీ దళం సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బి ) గురువారం పట్టుకుంది. బైర్‌గణీయ చెక్‌పోస్టు వద్ద వీరిని అదుపు లోకి తీసుకుంది. వారిని నేపాల్ పోలీసులకు అప్పగిస్తారు. హోమ్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అజమాయిషీలో సహస్రసీమబల్ పనిచేస్తుంది. భారత్ నేపాల్ సరిహద్దు లోని ఎలాంటి కంచె లేని 1751 కిమీ పొడవునా గస్తీ కాస్తుంది. 50 బెటాలియన్లు అంటే 60,000 మంది భద్రతా సిబ్బంది ఇందులో నియమాకమయ్యారు. నేపాల్ సరిహద్దుతో బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, సిక్కిం, సరిహద్దులను పంచుకున్నాయి. నేపాలీ భద్రతా దళాలు ఎపిఎఫ్‌తో ఎస్ఎస్‌బి ఎప్పటికప్పుడు చేరువగా ఉంటుందని, ఈ రెండూ సంయుక్తంగా గస్తీ కాస్తుంటాయని సీనియర్ అధికారి చెప్పారు. మొత్తం 291 మంది ఖైదీల్లో శిక్ష అనుభవిస్తున్న దాదాపు 260 మంది జెన్ జెడ్ ఆందోళనలను ఆసరా చేసుకుని జైలు నుంచి పరారయ్యారు. వారిలో 31 మందినే పోలీసులు తిరిగి వెనక్కు తీసుకు రాగలిగారు. మరో 13 మందిని భారత భద్రతా దళాలు పట్టుకున్నాయి. ఇంకా మిగిలిన 216 మంది పరారీలో ఉన్నారు.

# మోహన్ భగవత్‌కు 75 ఏండ్లు.. ప్రత్యేక వ్యాసంతో మోడీ విషెస్

వ్యాసం కొన్ని పత్రికలలో వెలువడింది. వసుధైవ కుటుంబకం ఆదర్శ వ్యక్తిత్వం మెహన్ భగవత్ సొంతం అని ప్రధాని కొనియాడారు. 2009 నుంచి ఆర్ఎస్ఎస్‌కు భగవత్ సంచాలకులుగా ఉంటూ వస్తున్నారు. ఇది ఇప్పుడు ఆయన జన్మదిన వజ్రోత్సవం కావడంతో పలువురు బిజెపి నేతలు అభినందనలు వెలువరించారు.సంఘ్ పరివార్‌ను విస్తరింపచేసుకుంటూ, చివరికి ఇది మైనార్టీల ఆలోచనల్లోకి కూడా చేరుకునేలా చేసేందుకు మోహన్ భగవత్ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రముఖులు ప్రశంసించారు. అధికారంలో ఉన్న బిజెపికి, సంస్థకు మధ్య సరైన సమన్వయం సాధిస్తూనే, అవసరం అయినప్పుడు పాలకపక్షానికి కూడా చురకలు పెడుతూ నిర్మాణాత్మక రీతిలోనే కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతకు ముందు వాజ్‌పేయి హయాంలో బిజెపి సారధ్యంలో సంకీర్ణ ప్రభుత్వ చలామణి తరువాతి దశలో 2004లో మోడీ సారథ్యంలో బలీయమైన బిజెపి సారధ్య ప్రభుత్వం వచ్చినదశలోనూ మోహన్ భగవత్ సమన్వయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. సేవాభావన ప్రధాన అంతర్లీన ఉద్దేశంగా ఉన్న ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా 32 వరకూ సంస్థలు కూడా ఉన్నాయి. విద్యా, కార్మిక, యువజన సంబంధిత అనుబంధ సంస్థలను బలోపేతం చేయడం, సరైన సమన్వయం కొనసాగించడం మోహన్ భగవత్ నాయకత్వ లక్షణానికి గీటురాయి అయింది. ప్రత్యేకించి ఆర్ఎస్ఎస్ బయటి ప్రపంచంతో, మార్పులు చేర్పులతో ప్రమేయం లేకుండా ఉంటోందనే అభిప్రాయాన్ని దూరం చేయడంలో మోహన్ భగవత్ కీలక పాత్ర పోషించారు.ఇతర మతాల మనోభావాలను కూడా గౌరవించాల్సి ఉందనే పిలుపుతో ఆయన కీలక సందేశాలు వెలువరించిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి మసీదు కింద ఓ శివలింగం ఉంటుందనుకోరాదు. అదే విధంగా ప్రతి భారతీయుడి డిఎన్ఎ ఒకే విధంగా ఉండాలని భావించరాదని చెప్పిన దశలో ఆయన ఈ సంస్థకు సరికొత్త రూపం తీసుకువచ్చే తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలతో సంస్థను మమేకం చేసే యత్నాలు సాగించారు, ఆర్ఎస్ఎస్ పట్ల అనుమానాస్పద చూపులతో ఉన్న ముస్లిం మైనార్టీల వైఖరిని సంస్థ పట్ల మార్చేందుకు పాటుపడ్డారని బిజెపి విశ్లేషకులు తెలిపారు. అంతకు ముందు సంస్థలు పలు బాధ్యతలు స్వీకరించి , దేశమంతటా పనిచేసిన అనుభవం పొందిన ఆయన అంతకు ముందు ఈ స్థానంలో ఉన్న కె సుదర్శన్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. విజయదశమి తో ఆర్ఎస్ఎస్ శతజయంతి నేపథ్యంలో మోహన్ భగవత్ సారథ్యం కీలకం అయింది. భగవత్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, పలువురు ఇతర మంత్రులు , సంఘ్ ప్రముఖులు శుభాకాంక్షలు పంపించారు.

## గొర్రెల స్కామ్‌లో బాధితులకు ఇడి నోటీసులు

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గొర్రెల స్కామ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. గొర్రెల స్కామ్ కేసులో బాధితులకు ఇడి నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఇడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఎపికి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి వారికి దళారి వ్యాపారి మొయినుద్దీన్ డబ్బులు చెల్లించలేదు. రైతులకు చెల్లించాల్సిన డబ్బును బినామీ ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నారనే ఆరోపణలున్నాయి. అధికారులు, బ్రోకర్లు కుమ్మక్కై రైతులకు దక్కాల్సిన నిధులు స్వాహా చేశారని ఇందులో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు, మాజీ మంత్రి తలసాని ఒఎస్‌డి పైనా కూడా కేసులు నమోదయ్యాయి. రూ.2.1 కోట్ల మేర అక్రమాలు జరిగాయనే కోణంలో అవినీతి నిరోధకశాఖ ప్రారం భించిన దర్యాప్తులోనే దాదాపు రూ.700 కోట్ల మేర స్కామ్ జరిగిందని ప్రాథమికంగా వెల్లడైంది. ఎసిబి విచారణ ఆధారంగా ఈ కేసులోకి ఇడి రంగ ప్రవేశం చేసింది. ఈ స్కామ్ లో రూ.1,000 కోట్లకుపైగా దారి మళ్లి ఉంటాయనే ఇడి అంచనా వేసింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఎసిబి ఆరోపిస్తోంది. గొర్రెలు కొనకుం డానే కొన్నట్టు రికార్డులు తయారీ చేశారని, వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఎసిబి పేర్కొంది.

## క్రికెట్ మ్యాచే కదా.. జరగనివ్వండి: భారత్-పాక్ పోరుపై సుప్రీం




న్యూఢిల్లీ : ఆసియా కప్‌లో భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ రద్దుకు దాఖలైన పిటిషన్ తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై అత్యవసరంగా విచారణ తేదీ ఖరారు చేయాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం పిటిషనర్ తరఫు న్యాయవాదికి తెలిపింది. ఎందుకింత తొందర అని ప్రశ్నించారు. న్యాయమూర్తులు జెకె మహేశ్వరి, విజయ్ బిష్ణోవ్‌తో కూడిన ధర్మాసనం ముందు విచారణకు పిటిషన్ వచ్చింది. 2025 ఆపియా కప్ లో భాగంగా ఈ నెల 14వ తేదీన దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం దాయాదులు భారత్ పాక్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరగాల్సి ఉంది.ఆదివారం మ్యాచ్ ఉంది. ఎంతైనా ఇది క్రికెట్ ఆటనే కాదు. దీనిపై తొందరపడి చేసేదేముంది? మ్యాచ్ జరగనివ్వండి, వెనువెంటనే దీని వాయిదాకు పిటిషన్ విచారణ చేపట్టాలా? అని ధర్మాసనం నిలదీసింది. పాక్ ఉగ్రవాదులు పహల్గామ్‌లో నరమేధం సాగించారని, అమాయకులైన భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్నారని, ఆ దేశంతో క్రికెట్ మ్యాచ్ నిలిపివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు అయింది. ఉర్వశి జైన్ ఆధ్వర్యంలో నలుగురు లా విద్యార్థులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. వెంటనే విచారణకు అప్పీల్ చేశారు. మ్యాచ్ ప్రజల సెంటిమెంట్‌కు, జాతీయ భావనకు విరుద్ధం అవుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. నిజానికి అయితే ఎటువంటి క్రీడ అయినా సంబంధిత జట్లు ప్రాతినిధ్యం వహించే దేశాల మధ్య సామరస్యానికి, మైత్రికి దారితీయాల్సి ఉంటుంది.అయితే పహల్గామ్ దాడి తరువాతి ఆపరేషన్ సిందూర్‌తో పరిస్థితి ఇందుకు అతీతంగా మారింది. మన పౌరుల ప్రాణాలు పొయ్యాయి. మన జవాన్లు ప్రాణాలకు తెగించి సాహస చర్యకు దిగారు. ఈ దశలో ఇరుదేశాల మధ్య క్రికెట్ ఏ ఉద్వేగాలతో సాగుతుందని పిటిషన్‌లో ప్రశ్నించారు. మ్యాచ్ జరిగితే ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు పోయిన పహల్గామ్ బాధిత కుటుంబాలు తల్లడిల్లుతాయని, మ్యాచ్‌ను ఎవరూ జీర్ణించుకోలేకపోతారని తెలిపారు. సయ్యాటకు దిగే పక్షంతో క్రికెట్ ఆట అనుచితం అవుతుందన్నారు. మన భారతీయ సైనిక దళాలు, మొత్తం మీద దేశ ప్రజల స్థయిర్యాన్ని కించపరుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో వరద బాధిత ప్రాంతాలకు విపత్తు సాయంగా రూ. 1200 కోట్లు ప్రధాని మోడీ గురువారం ప్రకటించారు. వైపరీత్యాల వల్ల మృతులైన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 వేలు వంతున ప్రకటించారు. అనాథలైన పిల్లలకు పిఎం కేర్స్ పథకం కింద సాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించారు. విపత్తులో క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం అందించిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. బాధితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జాలీ గ్రాంట్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి కష్టసమయంలో బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతుచిక్కని చార్లీ కిర్క్ హంతకుడు



ఒరెమ్(యుఎస్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, కన్జర్వేటివ్ పార్టీ క్రియాశీలక కార్యకర్త చార్లీ కిర్క్(31) హత్యకు గురయ్యారు. అమెరికా ఇప్పటికే నిండిపోయింది, ఇండియా నుంచి వచ్చే వారికి వీసాలు ఇవ్వనవసరం లేదని, స్వదేశీ ప్రజలకే పాధాన్యం ఇవ్వాలని ఆయన సెప్టెంబర్ 2న ఓ పోస్ట్ పెట్టి సంచలనం సృష్టించారు. చార్లీ కిర్క్, 'టర్నింగ్ పాయింట్ యుఎస్ఎ' యూత్ ఆర్గనైజేషన్ సిఈవో, సహవ్యవస్థాపకుడిగా ఉండేవారు. ఉతా వ్యాలీ యూనివర్శిటీ క్యాంపస్‌లో ఓ చర్చా కార్యక్రమంలో పాల్గొనప్పుడు కిర్క్ హత్యకు గురయ్యారు.చార్లీ కిర్క్‌పై కాల్పులు జరిపిన వ్యక్తిని గుర్తించే పనిలో పోలీసులున్నారని గురువారం ఉతాలోని ఓ అధికారి తెలిపారు. అతడు పైకప్పు నుండి దూకి మరీ పారిపోయాడు.కాల్పులు జరిపిన ప్రాంతం నుండి శక్తిమంతమైన బోల్టాక్షన్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్‌బిఐ తెలిపింది. దర్యాప్తు రెండవ రోజు కూడా కొనసాగుతున్నది. షూటర్ ఎవరు, అతడి లక్ష్యం ఏమిటి, అతడి లొకేషన్ లేక సాక్ష్యం వంటివి ఏవి దర్యాప్తు అధికారులకు అంతుచిక్కడంలేదు. వారు సెక్యూరిటీ వీడియోలను కూడా జల్లెడ పట్టారు.

## గ్రూప్-1 పరీక్ష దొంగలెవరో తేల్చాలి

## - కాంగ్రెస్ అసమర్థత వల్లే అవకతవకలు

## - సిట్టింగ్ జ్యూడీషియల్ కమీషన్ ఏర్పాటు చేయాలి

## - తాండూరులో బీఆర్ఎస్వీ నాయకుల నిరసన..



తాండూర్. సత్య మేవ జయతే  వికారాబాద్ జిల్లా  : తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష దొంగలను గుర్తించి.. కఠిన చర్యలు తీసుకోవాలని తాండూరు బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీను పిలుపు మేరకు గురువారం తాండూరు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు దత్తాత్రేయ రావు తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఆయన విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే గ్రూప్-1 పరీక్షలలో అవకతవకలు జరిగాయని విమర్శించారు.
ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీఓ నెం.29ను రద్దుచేయాలని అన్నారు. మళ్లీ గ్రూప్1 పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. హైకోర్టు ఆదేశించిన విధంగా సిట్టింగ్ జ్యూడీషియల్ కమీషన్ ఏర్పాటు చేసి.. గ్రూప్1 దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిస కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, యువకులు పాల్గొన్నారు..



వికారాబాద్ సెగ్మెంట్
వికారాబాద్ , నవాబ్‌పేట ,ధరూర్, కోటిపల్లి,  బంటారం, మోమిన్ పెట్, మర్పల్లి, పెద్దేముల్ మండల లకి మరియు వికారాబాద్ మున్సిపాలిటీ  కి
మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా లో అంతరాయం... సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

కామాధానం నుండి కడతాల్ మధ్యలో 1800%ఎఎ ఎఋ% మెయిన్ పైప్ లైన్ బట్టర్ ఫ్లై గేట్ వాల్వ్ ఫెయిల్యూర్ అవడం కారణంగా గేట్ వాల్వ్ యొక్క మరమ్మత్తుల పనులు చెప్పట్టడం జరుగుతుంది కావున ముడి వాటర్ (%ఞషఝ ఝవతీ% ) నిలిపివేయడం జరుగుతుంది. మిషన్ భగీరథ వాటర్ సప్లై రేపు మార్నింగ్ 6:00%ూఎ% అనగా తేది :-11.09.2025 నుండి 14.09.2025 రోజు వరకు నిలిపివేయుచున్నారు

ప్రతి గ్రామ పంచాయతీ సెకరేట్రి లా గారికి మరియు మున్సిపాలిటీ కమీషనర్ గారికి మరియు అన్ని గ్రామ ల ప్రజలకు తెలియజేయునది ఏమనగా గురువారం తేది :-11.09.2025 రోజు నుండి 14.09.2025 ఆదివారం రోజు వరకు అనగా 4 రోజులు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా లో అంతరాయము కల్గుతుంది దీనికి మేము చింతిస్తున్నాం.ఇట్టి విషయాన్నీ మిషన్ భగీరథ ఈ ఈ చల్మా రెడ్డి గారు బుధవారం నాడు ఒక పత్రిక ప్రకటన లో తెలియజేయడం జరిగింది కావున అన్ని గ్రామాలా ప్రజలు నీటి ని పొదుపు గా వాడుకోగలరు మరియు గ్రామా పరిధి లో ఉన్నా ఆల్ట్రానెట్ వాటర్ సప్లై చేసుకోగలరని కోరుచున్నాము.

## వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నవాబుపేట మండలం రైతులు భారీగా ధర్నా.




. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..రైతులు మాట్లాడుతూ %-% "ట్రీబుల్ ఆర్ రోడ్డు పాత అలైన్మెంట్ ప్రకారమే కొనసాగించాలి. ఇప్పటికే ప్రజలకు సౌకర్యంగా ఉన్న మార్గాన్ని మార్చి కొత్త అలైన్మెంట్ పెట్టడం వెనుక నేతల స్వార్థ ప్రయోజనాలే దాగి ఉన్నాయి. నేతల భూములకు ప్రాధాన్యం కల్పించి, వారి వెంచర్లకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే మార్పులు చేస్తున్నారు. ఇది రైతులకు, సాధారణ ప్రజలకు తీవ్ర అన్యాయం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
రైతులు మరింతగా పేర్కొంటూ %-% "ప్రజల అవసరాలను పక్కన పెట్టి నేతల కోసం మాత్రమే ప్రణాళికలు వేస్తే మేము ఊరుకోం. ప్రభుత్వం వెంటనే పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు పనులు కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే మా పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తాం" అని హెచ్చరించారు.ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొని నినాదాలు చేస్తూ ఆందోళనను ఉధృతం చేశారు.

# రైతులకు ఇక ఆ సమస్యలే ఉండవ్..!

### -%సాదా బైనామాలకు లైన్ క్లియర్

### -నోటిఫికేషన్ జారీ చేసిన సర్కారు




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా., ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని ఆ రైతులకు ఇది గొప్ప శుభవార్త. ఇన్నాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఇక నుంచి దూరం కానున్నాయి. రాష్ట్రంలోని 9.89 రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా నిర్ణయం తీసుకుంది. చాలా కాలంగా ఎదుర్కొంటున్న సాదా బైనామాల భూముల క్రమబద్ధీకరణకు తెలంగాణ సర్కారు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో తెల్లకాగితంపై కొనుగోలు చేసిన భూములకు పక్కా పట్టాలు అందబోతున్నాయి.గతంలో భూమి కొనుగోలు, అమ్మకాలు కేవలం కాగితాల ఒప్పందాలు, సంతకాలతోనే జరిగేవి. వీటిని సాదాబైనామాలు అని పిలిచేవారు. వీటి వల్ల రైతులకు బ్యాంకు రుణాలు లభించడం కూడా కష్టమయ్యేది. అయితే 2020 నవంబర్ 10 వరకు ఆన్‌లైన్ ద్వారా సాదాబైనామా దరఖాస్తులను స్వీకరించారు. కానీ ఆర్.ఓ.ఆర్. చట్టంలో ఈ అంశాన్ని చేర్చకపోవడంతో హైకోర్టు స్టే విధించింది. దాదాపు 9.89 లక్షల మంది రైతుల దరఖాస్తులు నిలిచిపోయాయి. ఇటీవల హైకోర్టు ఆ స్టే ఎత్తివేయడంతో, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనకు మార్గం సుగమమైంది. తాజాగా తెలంగాణ రెవెన్యూ శాఖ సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల సాదాబానామాలకు దరఖాస్తు చేసుకున్న 9.89 లక్షల మందికి లబ్ధిపొందనున్నారు. సుమారు 11 లక్షల ఎకరాల భూములకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ అయ్యే అవకాశం ఉంది.

**రైతులకు ఉపయోగాలు**

ఈ నిర్ణయం రైతులకు పలు విధాలుగా ఉపయోగపడనుంది. భూమికి సంబంధించిన చట్టబద్ధ పత్రాలు లభించడం వల్ల పట్టాదారు పాస్ పుస్తకాలు పొందుతారు. తద్వారా రైతులు రుణాలు పొందే అవకాశం ఉంటుంది. వారసత్వం, విక్రయం, భూమి రక్షణ వంటి అంశాల్లో ఇకపై సమస్యలు తలెత్తవు. భూమి రికార్డులు పూర్తిగా పారదర్శకంగా మారి, దళారుల కు ఎలాంటి తావు ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది..

# గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ టి జి పి స్ సి ఛైర్మన్ రాజీనామా చేయాలి

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్‌గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ యువ నాయకులు మంచన్ పల్లి సురేష్ డిమాండ్ చేశారు గ్రూప్ వన్  పరీక్షల్లో అవకతవకలు జరిగిన దానికి  నైతిక బాధ్యత వహిస్తూ టిఎస్పిసి  చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మహిళా అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యం అన్నారు563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు %ఋూాజ% షీల్డ్ కవర్లో పేర్కొంది...ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు,తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు...! దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయి..నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్..2 హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగింది అన్నారుఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచికి మరియు సుప్రీంకోర్టు కి వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం యువజన విభాగం నాయకులు %వీణ% జుబేర్, వరుణ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...




## ఆహార భద్రతా చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత  కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలుపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వారు ఇచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో ఫుడ్ కమిషన్ సభ్యులు భారతి ఆనంద్ శారద లతో పాటు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్ , ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఏ శ్రీనివాస్,  పౌరసరఫరాల అధికారి సుదర్శన్,  జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిఇఓ రేణుక దేవి, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్  తదితర అధికారులు పాల్గొన్నారు.




# వ్యాపారం అంటే స్వతంత్రమే

## -సామాజిక ఉద్యమకారుడు సద్దాం హుస్సేన్



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి: "ఉద్యోగం ఎంత పెద్దదైనా బానిసత్వమే, వ్యాపారం ఎంత చిన్నదైనా స్వతంత్రమే" అంటూ యువతలో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న సందేశాన్ని ఇచ్చారు సామాజిక ఉద్యమకారుడు సద్దాం హుస్సేన్.ఆయన మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధి కోసం తప్పనిసరిగా వ్యాపార రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. "మన వర్గాల వారు స్వంతంగా వ్యాపారాలు ప్రారంభించాలి. వారు చేసే చిన్న వ్యాపారాలనైనా మన సమాజం సమిష్టిగా ఆదరించాలి. రోజువారీ అవసరాలకు మనవాళ్లు తయారు చేసే వస్తువులను వినియోగించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది" అని అన్నారు. సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ %"మనం అందరం కలిసి మన వస్తువులను మనమే కొనుగోలు చేయాలి. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ దిశగా 'సభ్కా బాజార్ %-% సభ్కా సాథీ' అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన సంఘీభావం ఉంటే మన ఆర్థిక శక్తి పెరుగుతుంది, మనకే లాభం కలుగుతుంది. ఇతరుల కంపెనీలు, ఇతరుల వ్యాపారాలు ఆధారపడటం మానుకొని, మనలోనే ఉన్న వ్యాపారస్తులను ప్రోత్సహించాలి. ప్రతి ఒక్కరూ ఒక చిన్న వ్యాపారం ప్రారంభించినా, దానిని మనమందరం కలిసి నడిపించినా సమాజానికి పెద్ద బలం లభిస్తుంది" అని స్పష్టం చేశారు.

**- ఫూలే మార్ట్ విస్తరణకు పిలుపు**

భారతదేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఆర్థికంగా నిలబడి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఫూలే మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించిన సామాజికవేత్త, తెలంగాణా ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ గారికి సహకారం అందించాలని సద్దాం పిలుపునిచ్చారు."ఫూలే మార్ట్ వ్యాపారాన్ని తెలంగాణ అంతటా విస్తరించేందుకు ప్రతి బహుజనుడు ముందుకు రావాలి. మన వ్యాపారం మనమే చేసుకోవాలి. మనం పండించిన పంటల ఉత్పత్తులను మనమే గిట్టుబాటు ధరకు అమ్ముకొని ప్రయోజనం పొందాలి. ఫూలే మార్ట్ ద్వారా బహుజనులు అభివృద్ధి చెంది, ఆర్థిక సమృద్ధి సాధించాలి" అని తెలిపారు.

**- సమ సమాజం లక్ష్యం**

పల్లె నుండి పట్టణం, నగరాల వరకు ఫూలే మార్ట్ విస్తరించుకోవడం ద్వారా ఆర్థిక వికేంద్రీకరణ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. "సంపద కొందరి చేతుల్లో కాకుండా అందరి చేతుల్లో ఉన్నప్పుడే భారతదేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. అప్పుడు మాత్రమే సమ సమాజం ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరూ ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థిక ప్రయోజనం పొందాలి" అని సద్దాం హుస్సేన్ పిలుపునిచ్చారు.

సత్యమేవ జయతే



## కర్ణాటక ముఖ్య మంత్రి తో భేటీ అయిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..







సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. బెంగళూరులో జరుగుతున్న మూడు రోజుల 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (%జూూ%) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు బెంగుళూరు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆద్వర్యంలోని తెలంగాణ శాసన బృందం.
ఈసందర్భంగా కర్ణాటక విదాన సౌద వద్ద కన్నడ సాంప్రదాయంలో స్వాగతం పలికిన కర్ణాటక శాసనసభ అధికారులు.అనంతరం లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిద్దరామయ్య ఇతర రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, శాసనపరిషత్ చైర్మన్లు, డిప్యూటీ చైర్మన్లు, లేజిస్లేటివ్ సెక్రటరీలను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ శాసన బృందం.తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నోరు అదుపులో పెట్టుకో...

### .మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక..

### ..మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నోరు అదుపులో పెట్టు కొన్ని మాట్లాడాలి అన్ని మర్ పల్లి కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండలం అధ్యక్షులు సురేష్ నాయకులు రామేశ్వర్ మండల కేంద్రం లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం రైతుల భూముల దండుకొని స్థావరమని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి ని వెంట ఉన్న నాయకులు ఎదురు చూస్తున్నారని నీ వెంట ఉన్న వాళ్లంతా బిచ్చగాళ్ళని తీవ్ర స్థాయిలో విమర్శించారు మెతుకు ఆనంద్ మళ్లీ నువ్వు జీవితంలో ఎమ్మెల్యే కాలేవని గుర్తుంచుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆనంద్ భాగవతాలు చెక్కభజనలకు పనికొస్తావని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై లేని పోనీ ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు అన్నారు. పట్లూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం కు ఆహ్వానం పంపిన రాలేదని వారన్నారు. ఫార్మ్ హౌస్ లో కూర్చున్నారని వారు అన్నారు. అంబేద్కర్ దయ తోనే నువ్వు ఎమ్మెల్యే అయ్యావని అది గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే కు సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ రెడ్డి రవి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రసన్నరాజ్ పరామర్శ



సత్యమేవ జయతే – కట్టంగూర్ కట్టంగూర్ : మండల కేంద్రంలోని పద్మశాలికాలనీ చెందిన ఆకుల ఎల్లమ్మ, అంబేద్కర్ నగర్ కు చెందిన గోపగాని ముత్తయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ పార్టీ నాయకులతో కలిసి మృతదేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సయ్య గౌడ్ తండ్రి వెంకటయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని ప్లెక్సీకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, నాయకులు చెరుకు వెంకటాద్రి, గుండాల మల్లేష్, మేకల రమేష్, చింత నాగార్జున, ఊట్కూరి నాగయ్య, తండు సోమయ్య, నిమ్మనగోటి శివ, ఎలమంద, అంతటి నగేష్, చీరబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్తూపం నుంచి నాగేందర్ గౌడ్ గారి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ ప్రస్తుతం పదవులలో ఉన్న రాజకీయ నాయకులు లీడర్షిప్ ని ఒక పొజిషన్ గా ఫీల్ అవుతున్నారని లీడర్షిప్ అంటే పొజిషన్ కాదు లీడర్షిప్ అంటే సర్వింగ్ యాక్షన్ అని చెప్పొచ్చే విధంగా ట్రెండ్ సృష్టిస్తా వికారాబాద్ జిల్లాలో నాగేంద్ర గౌడ్ అసోసియేట్స్ చైర్మన్ అడ్వకేట్ రాజేందర్ గౌడ్ గారు వికారాబాద్ జిల్లాలో అమరవీరుల స్థూపం దగ్గర నుంచి పట్టభద్రులఎమ్మెల్సీగా నాగేందర్ గౌడ్ గారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్ర గౌడ్ గారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలోపు ఐదు లక్షల నుంచి 8 లక్షల మంది మేధావులను కలిసి వారి భావాలను సమస్యలను తెలుసుకొని అదే విధంగా తమ భావాలను కూడా వారికి తెలిపి ఎన్నికల లోపల పాల్గొంటామని రాజేంద్ర గౌడ్ గారు చెప్పడం జరిగింది.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా హైదరాబాదులో ఉన్న ప్రతి గల్లీ ప్రతి గ్రామం ప్రతి మండలానికి వెళ్లి నాగేంద్ర అసోసియేట్ ద్వారా ప్రతి గ్రామంలోపల పదిమందితోని కమిటీలు వేసి ఎన్రోల్మెంట్ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున చేస్తానని కూడా చెప్పడం జరిగింది.అదేవిధంగా గత 40 సంవత్సరాలుగా నాగేందర్ గౌడ్ గారు ఈ ప్రాంతంలోపల తెలంగాణ ఉద్యమం కావచ్చు అదే విధంగా అనేకమైన కీలక పదవులలో ఈ ప్రాంతానికి సేవ చేసిన తత్వాన్ని కూడా మీడియా ద్వారా ప్రజలకు వెల్లడించడం జరిగింది. అదేవిధంగా రాజేందర్ గౌడ్ గారు తాను చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను గురించి కూడా తెలపడం జరిగింది.అదేవిధంగా తాము నల్లులం కాదని పులులు లాగా పోరాడుతామని చెప్పి చెప్పడం జరిగింది.మేధావులందరూ కూడా చట్టరూప కల్పన లోపల అదేవిధంగా పాలకవర్గం లోపల ఉండవలసిందిగా తాను





కోరుకుంటూనా అని కానీ మేధావులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులలోపల పాలకవర్గంలోపల భాగస్వామ్యులుగా కాలేని పరిస్థితి ఏర్పడదని చెప్పడం జరిగింది. వచ్చే సంవత్సరం ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రానికే కాదు భారతదేశంలో కూడా ఒక కొత్త అధ్యయనానికి తెర లేపుతనని చెప్పి అదేవిధంగా ఒక కొత్త ట్రెండ్ తరహా రాజకీయాలలో పేదవాడు మేధావులు సమాజం పట్ల గౌరవం సమాజం పట్ల బాధ్యత కలిగి ఉన్న వ్యక్తి అభివృద్ధిలో భాగస్వామ్యుడు కావాలనుకున్న ప్రతి ఒక్క వ్యక్తి డబ్బు కులానికి అతీతంగా పాలకవర్గంలో చోటు దక్కించుకోవచ్చు అన్న విధంగా ఒక ట్రెండ్ సృష్టిస్తానని చెప్పడం జరిగింది. ప్రస్తుతం పదవులలో ఉన్న రాజకీయ నాయకులు లీడర్షిప్ ని ఒక పొజిషన్ గా ఫీల్ అవుతున్నారని లీడర్షిప్ అంటే పొజిషన్ కాదు లీడర్షిప్ అంటే సర్వింగ్ యాక్షన్ అని చెప్పొచ్చు విధంగా ట్రెండ్ సృష్టిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గారు శ్రీనివాస్ రెడ్డి గారు లక్ష్మి కాంత్ రెడ్డి గారు రాములు గారు వెంకటేష్ వెంకటేష్ గౌడ్ గారు చందూ గారు మహేందర్ గారు శ్రీశైలం యాదవ్ గారు మల్లేష్ గారు నర్సింలు యాదవ్ గారు విజయరామల విజయ్ సతీష్ గారు ఫక్రుద్దీన్ గారు సాజిత్ గారు అక్రమ్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డిఎల్ పిఓ కార్యాలయం ను తక్షణమే ఏర్పాటు చేయాలి

## ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం

సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 11డిఎల్ పిఓ కార్యాలయం ను తక్షణమే ఏర్పాటు చేయాలి అని
ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జహిరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని అన్నీ రాజకీయ పక్షాలు,యువజన సంఘాలు,కుల సంఘాలు, ప్రజలు అఖిల పక్షంగా ఏర్పడి నిరసనదీక్షలు,నిరాహార దీక్షలు,ఆందోళనలు చేయడం జరిగింది ప్రజల ఆందోళనలకు ప్రభుత్వం తలొగ్గి ఆనాడు జహిరాబాద్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. డివిజన్ గా మారిన తర్వాత ఆర్డిఓ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయం మాత్రమే ఇక్కడ ఏర్పాటు చేసారు డివిజన్ ఏర్పడి సుమారు 10 సంవత్సరాలు అవుతున్న డి ఏల్ పి ఓ డివిజన్ స్థాయి కార్యాలయం ఇంకా జిల్లా కేంద్రం సంగారెడ్డిలో నే ఎందుకు కొనసాగుతున్నారు అని ప్రశ్నించారు. డిఎల్ పీవో డివిజన్ స్థాయి కార్యాలయం జిల్లా కేంద్రం నుండే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు అని మండిపడ్డారు.కార్యాలయం అక్కడే కొనసాగడం వలన ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురి అవుతున్నారు ముఖ్యంగా గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు



జరగలేదు గ్రామాల బాగోగులు చూడాల్సిన బాధ్యత కార్యదర్శుల పైన ఉన్నది ఆజమాషీ చేయాల్సిన డిఎల్ పిఓ కార్యాలయానికి ఉంటుంది గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగితే డీఎల్ పిఓ కు విన్నవిస్తారు,ఈ కార్యాలయం జహిరాబాద్ లో లేనందున సంగారెడ్డికి వెళ్లలేక తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు కాబట్టి జిల్లా అధికారులు దృష్టి సారించి జహిరాబాద్ డివిజన్ కు సంబంధించిన డీఎల్ పిఓ కార్యాలయాన్ని వెంటనే జహిరాబాద్ లో ప్రారంభించి ప్రజల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.,ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి,సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి,లు ఉన్నారు

# జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి క్షేత్ర పర్యటన



సత్యమేవ జయతే కొండాపూర్ సెప్టెంబర్ 11 సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి ,కొండాపూర్, మండలాలలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి. సొమేశ్వర్ రావు ఇస్మాయిల్ ఖాన్ పేట్, తోగర్పల్లి, గ్రామాలలో పర్యటించి కూరగాయలు పండ్లతోటలు పండించే రైతులతో మీటింగ్ నిర్వహించారు. 20 గుంటల భూమిలో కడిల సాగు చేసినట్టు అయితే 50,000 ప్రభుత్వం నుండి రాయితి పొందవచ్చు అని మరియు ఓరం చుట్టు బాంబో మొక్కలు పెట్టుకుంటే మొక్కలు ఉచితంగా ఇవ్వడం జరుగును. అని తెల్పినారు .వీటితో పాటు ఆరటి, బొప్పాయి, జామ, మామిడి, వంటి పండ్ల తోటలకు రాయితి రూపంలో మేంటనెంస్ క్రింద డబ్బులు ఇవ్వడం జరుగును. వీటితో పాటు టమట, వంకాయ, మిర్చి వంటి కూరగాయ పంటలకు మల్చింగ్ విధానంలో సాగు చేస్తే 50% ప్రభుత్వం నుండి రాయితి పొందవచ్చు అన్నారు.. ఇంకను ఆయిల్ ఫాం పంటను సాగు చేసినట్టు అయితె మొక్కలకు 90 % రాయితి తో పాటు బిందు సేద్యనికి కూడ 90% రాయితి పొందవచ్చు మరియు పంట పండించడం వలన అదిక లాభాలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రంమంలో ఉద్యానశాఖ అధికారి బి శైలజ కూరగాయలు పండించే రైతులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం సీజ్ చేసిన దాదాపు 52 లక్షల విలువ గల 207.056 కేజీల గంజాయి దగ్ధం ..

**- మాధక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చుటయే లక్ష్యంగా జిల్లా పోలీసుల కృషి**

**- గంజాయి అక్రమ రవాణ, విక్రయించిన కఠిన చర్యలు .**

**- జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

సత్యమేవ జయతే – నార్కట్ పల్లినార్కట్ పల్లి : మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 18 కేసులలో 207.056 కేజీల గంజాయి 118 గంజాయి చెట్లు 173 మత్తు టాబ్లెట్స్ సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుషంగా జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా యస్.పి గారూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత




జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారి పైన ప్రత్యేక నిఘా పెడుతూ పట్టుబడి చేయడం జరిగింది . జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నమని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నొ దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
– యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి.
జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని,జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుంది అని అన్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కి సమాచారం తెలపాలని కోరారు.

సత్యమేవ జయతే



## పిడుగు పడి మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

**- ఒక్కొక్క కుటుంబంకు రూ. 25 లక్షలు చెల్లించాలి.**

**- బీఎస్పీ జిల్లా కార్యదర్శి శశి తేజ వర్మ.**



సత్యమేవ జయతే – అయిజ అయిజ : బుధవారం నాడు అయిజ మండలం భూంపురం గ్రామంలో పొలం పనికి వెళ్లిన కూలీలపై ప్రమాదవశాత్తు పిడుగు పడి మృతి చెందిన భూంపురం గ్రామానికి చెందిన సర్వేష్, పార్వతి మరియు పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్య లకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారి పిల్లల చదువుల బాధ్యతను కూడా ప్రభుత్వము తీసుకోవాలని, అదేవిధంగా అర్హులైతే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి శశి తేజ్ వర్మ నేడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడ్డ నలుగురికి కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించి, వైద్య ఖర్చులకు రూ. 10 లక్షలను ప్రభుత్వం పరిహారం చేయాలని కోరారు.వర్షాకాలంలో పిడుగు పడే సందర్భాలలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అధికారులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పిడుగు పడి మృతి చెందిన వారికి బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ తరఫున సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఇ సైన్ స్కానింగ్ విధానం రద్దు చేయాలి.

**- ప్రభుత్వ విధానాలతో ప్రజలకు ఇబ్బందులు.**

**- సర్వర్ ప్రాబ్లెమ్ ను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.**

**- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**



సత్యమేవ జయతే – సూర్యాపేట సూర్యాపేట : రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఈ సైన్ స్కానింగ్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. గత పది రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం ఈ సైన్ స్కానింగ్ విధానం తీసుకురావడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమిషాల్లో పూర్తయ్యేది గంటన్నర పైగా సమయం వృధా అవుతుందని అన్నారు. ప్రభుత్వం తలా తోక లేని విధానాలు తీసుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలు సర్వర్ ప్రాబ్లం ఈ కేవైసీ స్కానింగ్ ప్రాబ్లం తో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నా రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అవుతుందని విమర్శించారు. గతంలో పదివేల రూపాయలు చెల్లించిన వారికి ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటికి కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏర్పడుతున్న సర్వర్ ప్రాబ్లం నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, రాపర్తి వెంకన్న గౌడ్, సరగండ్ల కోటేష్, గుమ్మడవెల్లి శీను, మధు, మహేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కుటుంబంతో ఖజానా ఖాళీ



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లరాజన్న సిరిసిల్ల : తెలంగాణ ఖజానా ఖాళీ కావడానికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతి విషయమై ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

సిరిసిల్లలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల రాములు అధ్యక్షతన మంత్రి వివేక్‌కు సకల జనుల ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామని, మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే అదే పథకం ద్వారా గృహాలు కట్టించి అందజేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డితో పాటు పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కోర్టుకు శంకుస్థాపన చేస్తాం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**- 81 కోట్లతో నిర్మించనున్న కోర్టు భవనానికి భూమి పూజ కోసం సిఎం ను ఆహ్వానిస్తాం**

**- 35 లక్షలతో ముడా నిధులతో నిర్మించనున్న పార్కింగ్ షెడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన**

**- విద్యా నిధి ద్వారా లైబ్రరీ, రీడింగ్ రూం మరియు కంప్యూటర్లు ఏర్పాటు**

**- విద్యా నిధికి 5 లక్షల రూపాయలు ప్రకటించిన సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్**

**- న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ**



సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : జిల్లా లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి శంకుస్థాపన చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 35 లక్షలతో నిర్మించనున్న పార్కింగ్ షెడ్ నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని చెప్పారు. విజన్ 2047 తో పనిచేస్తున్నామని, రానున్న 20 సంవత్సరాల కాలంలో నగరంలో కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం తో పాటు, నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాల కాలం మన మహబూబ్ నగర్ పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ ను ప్రధానంగా ఎడ్యుకేషనల్ హబ్ గా, మెడికల్ హబ్ గా, ట్రాన్స్ పోర్ట్ హబ్ గా అభివృద్ధి చేయుటకు తాను కృషి చేస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత మూడు ఇంజనీరింగ్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి ఐఐఐటి కళాశాల అని అన్నారు. రాబోయే 10 సంవత్సరాల కాలంలో సుమారు 10 వేల మంది ఇంజనీర్లను కేవలం మన జిల్లా నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందుతారని ఆయన గుర్తు చేశారు. అందుకే ఎక్కడైన కొత్తగా కంపెనీలు ఏర్పాటు చేస్తున్నా ముందుగా మహబూబ్ నగర్ చుట్టుపక్కల కంపెనీలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని తద్వారా, మన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

అభివృద్ధి అనేది ఒకటి రెండు సంవత్సరాల లోనే సాధ్యం కాదని, కనీసం పది సంవత్సరాల సమయం పట్టుతుందన్నారు. రాబోయే రోజుల్లో మన మహబూబ్ నగర్ కు అగ్రికల్చర్, ఫార్మసీ, అదనంగా మరొక్కటి పాలిటెక్నిక్ కళాశాలను కూడా తెచ్చి ఇక్కడ పుట్టిన పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేకుండా ఇక్కడనే చదువుకొనే విధంగా ఇంకా అధునాతన కోర్సులు, కాలేజ్ లను తెస్తామన్నారు. కోర్టు ఆవరణలో విద్యా నిధి ద్వారా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడానికి కంప్యూటర్లు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువ న్యాయవాదుల కోసం , మహిళా న్యాయవాదుల కోసం రీడింగ్ రూం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్ విద్యా నిధికి తాను 5 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని ఆ డబ్బును కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిజిటల్ లైబ్రరీ కోసం వినియోగించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు, ప్రతాప్ కుమార్ గారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతాప్ కుమార్ లాగా అందరూ కూడా విద్యా నిధికి సహకరించాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయవాదులకు ఆయన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రావు, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుర్మయ్య, ఇసి సభ్యులు ఇలియాజ్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విష్యత్తు మీదే : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





సత్యమేవ జయతే – మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ : మంచిగా చదువుకుంటే భవిష్యత్తు మీదే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు విద్యార్థులకు సూచించారు. మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని బోయపల్లి లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారు తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కాసేపు మాట్లడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిత్యం పాఠశాల కు రావాలని ఆయన సూచించారు. డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను త్వరలో అందించే ప్రయత్నం చేస్తామన్నారు. పదవ తరగతి లో మంచి మార్కులు సాధించి, ఐఐఐటి కళాశాలలో సీటు సంపాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మన మహబూబ్ నగర్ బిడ్డల కోసమే ఐఐఐటి కళాశాల తెచ్చాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ నాయకులు సిజె బెనహోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, దండోర నర్సింహులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మోతిలాల్, జాజి మొగ్గ నర్సింహులు, శరత్ చంద్ర, రాషెద్ ఖాన్, ఖాజా పాషా, నాయకులు జాజి మొగ్గ నర్సింహులు, బ్యాగరి వెంకటస్వామి, రామాంజనేయులు, అబ్దుల్ హక్, దేవేందర్ నాయక్, ఎఎంఒ దుంకుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి

సత్యమేవ జయతే – మేడ్చల్ మల్కాజిగిరి
మేడ్చల్ మల్కాజిగిరి : కూకట్పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టి పి సి సి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.ఈ ఘటనను ఖండించారు.నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



సత్యమేవ జయతే



## పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై నిరసన %-% సంగారెడ్డి బీఆర్ఎస్వి నేతలు



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిరసన జరిగింది. రాష్ట్ర బీఆర్ఎస్వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల ప్రకారం జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి, కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నిరసనలో నేతలు మాట్లాడుతూ 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో రెండు సెంటర్లలో 71 మంది ఎంపిక కాగా మిగిలిన 26 సెంటర్లలో కేవలం 139 మంది మాత్రమే ఎంపిక కావడం అనుమానాస్పదమని అన్నారు. 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టిజిపిఎస్సి షీల్డ్ కవర్లో పేర్కొన్నారని తెలిపారు. ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపిక కాగా, తెలుగు లో 8,694 మంది పరీక్ష రాసినా కేవలం 56 మంది మాత్రమే ఎంపిక కావడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకున్నప్పుడు మార్కులు తగ్గించడం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమని మండిపడ్డారు.

2011లో కూడా కమిషన్ అవకతవకలకు విద్యార్థులు బలయ్యారని, ఆ సమయంలోనూ పోరాటం చేశామని, ప్రస్తుతం కూడా అదే విధానాన్ని అనుసరించడం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచ్ లేదా సుప్రీంకోర్టుకు వెళ్లకుండా అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సదాశివపేట మండల అధ్యక్షులు పాండు నాయక్, అఖిల్, సందీప్, అక్షయ్, నాసర్, కార్తిక్, శశి, తారా కళాశాల అధ్యక్షులు శ్రీమాన్, భాను ఉదయ్, సాయితేజ, సాయికుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కే రాజయ్య



సత్యమేవ జయతే – పటాన్ చెరుపటాన్ చెరు : పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు యజమాన్యం వెంటనే పరిష్కరించాలని యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీ ముందు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దీక్షను ప్రారంభించారు. కంపెనీలో గత 15 సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా యజమానియం వ్యవహరిస్తుందని, సమస్యలు పరిష్కరించకపోతే హైదరాబాద్ లో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

చట్టాల ప్రకారం కార్మికులను నేరుగా ఉత్పత్తిలో పనిచేయించుకోరాదని కోర్టు డిపార్ట్మెంట్ చేయించుకోరాదని చెప్తున్నప్పటికీ యజమానియం పట్టించుకోవడం లేదన్నారు. కంపెనీలో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ మాణిక్ మాట్లాడుతూ యజమానియం మొండి వైఖరి విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజు, వెంకటేష్, చంద్రయ్య, అన్నాజీ, శ్రీనివాస్, చంద్రకాంత్, రాములు, సురేఖ, ప్రభు, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తిరుగుబాటు మొదలైంది..! పోలీసులపై రైతుల కన్నెర్ర..!!



సత్యమేవ జయతే – హైదరబాద్ హైదరాబాద్ : ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలో తిరుగుబాటు మొదలైంది. కాంగ్రెస్ సర్కార్పై అన్ని వర్గాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నదాతలు చీల్చిచెండాడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రైతులను నిలువునా మోసం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డిపై అన్నదాతలు భగ్గుమంటున్నారు. సీఎం రేవంత్ పాలన కంటే కేసీఆర్ పాలనే బాగుండే అని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది రైతులు కేసీఆర్‌ను తలచుకుని కన్నీరు పెట్టుకుంటున్నారు.

గత కొద్ది రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సమస్య తలెత్తిన సంగతి తెలిసిందే. యూరియా కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారు. సరిపడా యూరియా లేకపోవడంతో పోలీసు పహారా మధ్య అన్నదాతలకు యూరియాను పంపిణీ చేస్తున్నారు.

అయితే యూరియా కావాలంటూ ఆందోళనకు దిగిన అన్నదాతలను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. యూరియా అడిగిన తోటి రైతును అరెస్ట్ చేయబోతే మిగతా రైతులందరూ మూకుమ్మడిగా పోలీసులపై తిరగబడ్డారు. సిద్దిపేట మండలం ఇర్కోడ్ గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. పోలీస్ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ సర్కార్పై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు అన్నదాతలు.

చివరకు అన్నదాతల ఆగ్రహానికి పోలీసులు గురికాక తప్పలేదు. రైతుల మూకుమ్మడి దాడి నుంచి తప్పించుకునేందుకు పోలీసులు యత్నించారు. ఎస్ఐకి కానిస్టేబుల్స్ ప్రొటెక్షన్‌గా నిలిచారు. ఒక్క యూరియా బస్తా కోసం అన్నం, నీళ్లు లేక తిరుగుతున్నాం.. అర్ధరాత్రి వచ్చి పడిగాపులు కాస్తున్నాం అని పోలీసులపై రైతులు మండిపడ్డారు.

# గురుతరమైన బాధ్యత మీదే : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : అడవుల సంరక్షణలో గురుతరమైన బాధ్యత అటవీశాఖ అధికారుల పైననే ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షణ చేయడంలో విధినిర్వహణలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. తమ ప్రాణాలను అడ్డుపెట్టి అడవులను కాపాడుకోవడానికి అటవీశాఖ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన చెప్పారు. అడవులు కాపాడుకుంటేనే వర్షాలు బాగా కురిసి, రైతులు సంతోషంగా ఉంటారని ఆయన చెప్పారు . అటవీశాఖ అధికారుల చేతనే టూరిజం శాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇకో టూరిజంను ప్రచారం చేయడంలో మీ పాత్ర గొప్పదని అన్నారు. మన మహబూబ్ నగర్ లో విస్తారమైన అడవులు ఉన్నాయని, ఇప్పుడు చిరుతలు కూడా బాగా పెరిగి జనావాసాలకు వస్తున్నాయని ఆయన చెప్పారు. వన్యప్రాణులను రక్షించుకుంటూ, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా సమతుల్యత తోటి పనిచేస్తూ మీ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎఫ్ఓ సత్యనారాయణ, ఎఫ్ డి ఓ గణేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ హై, కమాలుద్దీన్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఉన్నత హోదా - సామాన్య సేవ

**- మానుకోట జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ గారి ప్రేరణాత్మక సేవలు**

సత్యమేవ జయతే – మానుకోట మానుకోట : ఒక చిన్న అగ్గిపుల్ల కూడా పెద్ద అడవిని దహనం చేయగలదు. అలాగే, రైతన్నల అసంతృప్తి ఎప్పుడైనా అల్లర్లుగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. గడిచిన ఇరవై రోజులుగా యూరియా కొరతతో రగిలిపోతున్న రైతు గుండెల్లో ఆవేదన, కోపం ముదిరినా%౯% వందలాది మంది రైతులు ఒకేసారి యూరియా కోసం పోటెత్తినా%౯% ఒక్క చోట కూడా అల్లరి జరగకపోవడం వెనుక పోలీసుల కఠిన కృషి, సహనం ఉన్నాయి. ఈ అగ్నిపరీక్షలో విజయాన్ని సాధించగలిగిన వెనుక ఉన్న నిజమైన నాయకుడు %-% మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ గారు.

ఒక జిల్లాను శాసించే అధికార హోదా ఆయనది. వందలాది సిబ్బందిని నడిపించే శక్తి ఆయనది. అయినప్పటికీ, ఆయన ఎంచుకున్నది ఏసీ గదులు కాదు %-% రైతన్నల మధ్య మట్టిదూళి. ఆదేశాలు ఇచ్చి కుర్చీలో కూర్చోలేదు. రాత్రి, పగలు, తెల్లవారుజామున 3 గంటలైనా, 4 గంటలైనా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ప్రత్యక్షంగా విధులు నిర్వర్తించారు. హోదా మరిచి ఒక సాధారణ పోలీస్‌లా నిలబడి, రైతులకు టోకెన్లు పంచారు, బస్తాలు మోశారు.

ఒక వృద్ధ రైతు భుజం తట్టి "అయ్యా, నేనున్నాను" అని ఓదార్చిన క్షణం%౯% ఆయన హృదయం రైతు గుండె చప్పుడే విన్నట్టుంది. బహుశా ఆయన కూడా రైతుబిడ్డ కావచ్చని అనిపించింది. లేకపోతే రైతు బాధను అంతగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. రైతులు ఆవేశంలో ఉన్న సమయంలో మైక్ పట్టుకుని ఓపికగా వారిని



శాంతింపజేసిన తీరు ఆయన ప్రత్యేకతను తెలియజేసింది. అధికారిగా కాకుండా పెద్దకొడుకులా రైతన్నలకు అండగా నిలిచారు. సుధీర్ రామనాథ్ కేకన్ గారిని చూసి తెలిసింది %-% నాయకత్వం అంటే కేవలం నడిపించడం కాదు, కలిసి నడవడం అని. ఈ సంఘటన ఒక్కటే చాలింది %-% తుఫానొచ్చినా భయం లేదనే ధైర్యాన్ని ప్రజల్లో నింపడానికి. "ఏ కష్టం వచ్చినా పోలీసులు మనకు అండగా ఉన్నారు" అనే నమ్మకాన్ని కలిగించడానికి.

ప్రజల గుండెల్లో ఇంతటి ఆశ, భరోసా కలిగించిన తొలి ఎస్పీగా నిలిచారు సుధీర్ రామనాథ్ కేకన్ గారు. భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లైనా ఎదుర్కొనే సత్తా ఆయనకు ఉందని ఈ ఘటన నిరూపించింది. ఇది కేవలం ఒక అధికారిక సంఘటన కాదు, సేవే మన హోదా అనే నిజాన్ని చెప్పిన స్ఫూర్తిదాయక గాథ.

# కులకచర్లలో యూరియా కోసం రైతుల ధర్నా



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. తాము వేసిన వరి పంటకు సకాలంలో యూరియా వేయక పోవడం వలన పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం నెల రోజుల నుండి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లా కులకచర్ల పెద్ద గేటు చౌరస్తాలో ధర్నా నిర్వహించిన రైతులు వాహనాలను ఆపివేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ప్రతి రెండు రోజులకు ఒక సారి సగం లారీని మాత్రం తమ మండలానికి పంపిస్తే వేల ఎకరాల్లో వరిపంటను సాగుచేశామని డిమాండుకు తగ్గ ఎరువులు రాక పోవడంతోనే రైతులం ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైతులు ఆగ్రోసేవా కేంద్రాల దగ్గర, డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కాని, ప్రజాప్రతినిధులు కాని వచ్చి రైతులకు ధైర్యాన్ని చెప్పలేక పోతున్నారని అన్నారు.

పరిగి ఎమ్మెల్యే వెంటనే స్పందించి మండలానికి రైతులకు సరిపోను యూరియాను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వెంటనే కులకచర్ల ఎస్ఐ రమేశ్‌కుమార్ వారిసిబ్బందితో ధర్నా కార్యక్రమం దగ్గరకు వెళ్లి రైతులకు యూరియా గురించి తెలియజేశారు. శుక్రవారం కులకచర్ల మండలానికి రెండు లారీల యూరియా వచ్చేవిందంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా నుండి విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాఘవేందర్‌గౌడ్, మహిపాల్‌తో పాటు వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భారత ఉపరాష్ట్రపతికి వేతనం ఉండదు.

పార్లమెంట్‌లో రాజ్యసభ బాధ్యతలను పూర్తిగా చూసుకునే చైర్మన్ హోదా ఉంటుంది. అలాంటిది ఉపరాష్ట్రపతి జీత భత్యాలు, భారత ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలు, పెన్షన్, ఇతర సదుపాయాలు అన్ని ఉంటాయి. ఉపరాష్ట్రపతికి దేశ ప్రధానమంత్రి లాగా ప్రత్యేక వేతనం అంటూ ఉండదు..: మన దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతి. రాజ్యాంగబద్ధంగా భారతదేశ రెండో అత్యున్నత పదవి ఉపరాష్ట్రపతి. దేశానికి కొత్త ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వచ్చారు . సెప్టెంబర్ 9న జరిగిన ఎన్నికల్లో ఆయన ఇండియా అలయన్స్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని 152 ఓట్ల తేడాతో ఓడించారు. కానీ దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన ఉపరాష్ట్రపతి సాధారణంగా రెగ్యులర్ జీతం పొందరని మీకు తెలుసా ? ఇది కొంచెం వింతగా అనిపించవచ్చు. ఇది ఎందుకంటే ఉపరాష్ట్రపతి జీతం రాజ్యసభ చైర్మన్ పదవికి నేరుగా ముడిపడి ఉంటుంది.పార్లమెంట్‌లో రాజ్యసభ బాధ్యతలను పూర్తిగా చూసుకునే చైర్మన్ హోదా ఉంటుంది. అలాంటిది ఉపరాష్ట్రపతి జీత భత్యాలు, భారత ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలు, పెన్షన్, ఇతర సదుపాయాలు అన్ని ఉంటాయి. ఉపరాష్ట్రపతికి దేశ ప్రధానమంత్రి లాగా ప్రత్యేక వేతనం అంటూ ఉండదు. రాజ్యసభ చైర్మన్‌గా ఆయన పొందే జీతం నెలకు దాదాపు రూ. 4 లక్షలు. ఈ జీతం పార్లమెంట్ చట్టం, పార్లమెంటేరియన్ల జీతాలు, భత్యాల చట్టం, 1953 ప్రకారం నిర్ణయించింది. ఉపరాష్ట్రపతి పదవికి ప్రత్యేక జీత నిబంధన లేదు. అందుకే ఆయన కార్యనిర్వాహక చైర్మన్‌గా తన వేతనంపై ఆధారపడి ఉంటారు. ఉపరాష్ట్రపతికి ఈ సౌకర్యాలు లభిస్తాయి:వేతనం అందుకోకపోయినా ఉపరాష్ట్రపతికి అనేక ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తారు. ఢిల్లీలోని లుటియెన్స్ జోన్‌లో ఉన్న విలాసవంతమైన ప్రభుత్వ నివాసాన్ని ఆయనకు ఉచితంగా అందిస్తారు . ఈ నివాసానికి ఎలాంటి అద్దె ఉండదు. దీనితో పాటు ఉపరాష్ట్రపతికి రోజువారీ భత్యం, ప్రయాణ భత్యం, మెరుగైన వైద్య సౌకర్యాలు, అనేక ఇతర భత్యాలు కూడా లభిస్తాయి.పొటెక్షన్ (గ్రూప్ ), సెక్యూరిటీ కవర్‌తో సహా అత్యున్నత స్థాయి భద్రత లభిస్తుంది

## ఎడిటోరియల్

# రోడ్లు బాగుంటేనే ప్రాణాలకు భద్రత

కర్ణాటక లోని మంగళూరు సమీపాన ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి 66 పై 44 ఏళ్ల మహిళ అకస్మాత్తుగా గుంతలో పడిపోగా, అదే సమయంలో స్పీడుగా వచ్చిన ట్రక్కు చక్రాలు ఆమె ప్రాణాలను బలిగొన్నాయి. రోడ్ల భద్రత ఏ విధంగా ఉందో ఈ సంఘటన చెబుతుంది. 2019 23 మధ్యకాలంలో కేవలం రోడ్లపై గుంతల కారణంగానే టూవీలర్లు మరణాలసంఖ్య 9109 వరకు ఉన్నట్టు రోడ్లు, రవాణా మంత్రిత్వశాఖ వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాదుల దాడులకంటే రోడ్ల గుంతల మరణాలే ఎక్కువగా ఉన్నాయని ఎస్. రాజశేఖరన్ కేసు (2025) కేసులో సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి ప్రమాదాలు అధిక సంఖ్యలో జరగడానికి ఆయా మున్సిపల్ పరిధిలోని అధికారుల బాధ్యతారాహిత్యమే కారణమని సుప్రీం కోర్టు హెచ్చరించింది.రోడ్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, ముఖ్యంగా నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం వల్లనే గుంతలు పుట్టుకొస్తుంటాయి. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి, నగరాలు, పట్టణాలు, గ్రామాల వరకు రోడ్ల నిర్వహణలో రాజీపడడంలో నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రబలంగా కనిపిస్తోంది. రోడ్ల నిర్వహణ నుంచి జీవితాలకు భద్రత పొందడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రజల కనీస హక్కుగా చట్టపరమైన ఆశ్రయం పొందవచ్చని బొంబై హైకోర్టు 2015 లో గుర్తు చేసినప్పటికీ, ప్రజలకు అవగాహన కలగడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో నష్టాలపాలైన బాధితులు తగిన నష్టపరిహారం పొందే హక్కు కూడా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ప్రజాసేవకులు తమ విధుల నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించినప్పుడు ఆర్టికల్ 300 ఉపయోగించి నష్టపరిహార న్యాయం పొందవచ్చని కూడా సుప్రీం కోర్టు సూచించింది. రోడ్ల భద్రత విషయంలో అధికార యంత్రాంగం కచ్చితంగా బాధ్యత వహించవలసి ఉంది. అలాగే ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలోని రోడ్ల నిర్వహణలో తమ అధికారాలను ఉపయోగించితే బాగుంటుంది. రోడ్ల నిర్వహణ సరిగ్గా అధికారులు నిర్వహించేలా చట్టపరమైన చట్రం అవసరం. అలాగే గుంతల మరమ్మతుకు అవసరమైన అత్యాధునిక యంత్రాలను కూడా వారికి సమాకూర్చడం తప్పనిసరి. ఈ పనులను చేపట్టే నిర్లక్ష్యం, ఉదాసీనత వహించకుండా కచ్చితమైన జవాబుదారీ వహించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలి. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలు విధించడం అవసరం. సమర్థవంతమైన పరిష్కార వ్యవస్థను అమలు చేయాలి.

# ఇప్పటికీ స్వేచ్ఛాయుత వ్యూహామే!



%భారత విదేశాంగ విధానం గురించి ఎస్‌సిఒ తియాన్‌జిన్ సమావేశాల తర్వాత పలు విధాలైన వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. వాటిలో అన్నింటి కన్న ఎక్కువగా కనిపిస్తున్న అభిప్రాయం, భారతదేశం ఇక అమెరికా కూటమికి పూర్తిగా దూరమైపోయి చైనా, రష్యా కూటమిలో చేరిపోవటం ఇంకా జరగకున్నా ఆ దిశలో ప్రయాణం మొదలుపెట్టిందినేది.. ఈ అభిప్రాయానికి పరాకాష్ట అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి వినిపించింది. తామిక ఇండియాను రష్యాను కూడా చైనాకు కోల్పోయినట్లు తోస్తున్నదని దీనమైన మొహంతో అన్నారాయన. ఆ ముగ్గురి మైత్రి చిరకాలం వర్ధిల్లుగాక అని ఆశీర్వదించారు. చపలచిత్తానికి పేరుబడిన ఆయన ఆ మరునాడే మాట మార్చి, అట్లా కాదు ప్రధాని మోడీ తన ప్రియమిత్రుడేనని ప్రకటించారు. అందుకు మోడీ కృతజ్ఞతలు తెలుపుతూ అమెరికాతో తాము వ్యూహాత్మక భాగస్వాములమని గుర్తుచేసారు.ఇంతకూ ఏమి జరుగుతున్నట్లు? అది చర్చించే ముందు ట్రంప్ ప్రకటనలోని ఒక ఆసక్తికరమైన అంశాన్ని గుర్తించాలి. తాము చైనాకు భారతదేశాన్ని కోల్పోయామనటంతో ఆగక రష్యాను కూడా పేర్కొనటమేమిటి? రష్యా, చైనాలు పూర్తిగా సన్నిహితమైనవే కదా? అయినప్పటికీ ట్రంప్ ఆ విధంగా మాట్లాడారంటే, రష్యా మునుముందు చైనాకు దూరమై తమకు మిత్రదేశంగా మారగలదని ఆశించి, ఇపుడు తియాన్‌జిన్ పరిణామంతో భంగ పడ్డారా? ట్రంప్ ఈ ప్రస్తావనను ఎందువల్లనో ఎవరూ చర్చించటం లేదుగాని, ఇది అమెరికన్ వ్యూహాత్మక రాజకీయాల దృష్ట్యా ఎంతమాత్రం విస్మరించగలది కాదు. ఈ చర్చను కొద్దిసేపు పక్కనఉంచి భారతదేశం విషయం చూద్దాము.తియాన్‌జిన్‌తో పాటు అందుకు కొద్ది ముందు వెనుకలుగా జరిగిన పరిణామాలను గమనించినపుడు మూడు విషయాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఒకటి, బహుళ ధ్రువ ప్రపంచ భావన వైపు ఇండియా గతం కన్న మరికొంత ముందుకు జరిగింది. రెండు, అమెరికన్ కూటమితో తెగతెంపులు చేసుకునే ఆలోచనలు ఎంతమాత్రం లేవు. మూడు తన ప్రయోజనాల కోసం స్వేచ్ఛాయుత వ్యూహాన్ని అనుసరించే వెనుకటి విధానమే మునుముందు కూడా కొనసాగుతుంది. వీటిలో మూడవ దానికి సంబంధించి కొన్ని దృష్టాంతాలను చూడండి. చైనాకు మోడీ అమెరికాకు సన్నిహితమైన జపాన్ మీదుగా ప్రయాణించి పలు ఒప్పందాలు చేసుకున్నారు. దక్షిణ చైనా సముద్రం ద్వారా స్వేచ్ఛా సముద్రయానం, అరుదైన లోహాలు, ఖనిజాలు, పరస్పర భద్రతల వంటి ప్రస్తావనలు వచ్చాయి. వీటిలో ముఖ్యంగా స్వేచ్ఛా సముద్రయానం విషయమై చైనా ఒకవైపు, అమెరికాతోపాటు ఇండియా, జపాన్, ఫిలిప్పీన్స్ వంటివి మరొకవైపు ఉన్నాయి.క్వాడ్ అయితే మరింత విస్తృతమైనది, దీర్ఘకాలిక వ్యూహం కలది. ఇండో పసిఫిక్ అనే పేరిట ఈ సముద్రాలన్నింటా చైనాను కట్టడి చేసే ఉద్దేశంతో అమెరికా ఆస్ట్రేలియా జపాన్ ఇండియాలతో కూడిన వేదిక అది. దానిని సైనిక కూటమిగా మార్చే అమెరికా ప్రయత్నాలతో భారత దేశం విభేదించింది గాని, అదే సమయంలో అందులో భాగస్వామికావటం గమనించ దగ్గది. నిజానికి సునామీ సమయంలో 2007లో ఏర్పడిన క్వాడ్ లక్షాలు వేరు. తర్వాత పదేళ్లకు 2017లో అమెరికా దానిని స్పష్టంగా చైనా వ్యతిరేక సంస్థగా మార్చింది. ఆ విషయం తెలిసినప్పటికీ మోడీ ప్రభుత్వం చైనాతో గల సమస్యల కారణంగా దేశప్రయోజనాల కోసం అందులో కొనసాగింది. ఇంతకూ విషయమేమింటే, అటువంటి పరస్పర సంబంధాలు గల జపాన్ మీదుగా మోడీ చైనాకు ప్రయాణించటం ఒక సంకేతాత్మకం కాగా, ఎస్‌సిఒ సమావేశాలు జరిగిన వెంటనే, బీజింగ్‌లో నిర్వహించిన జపాన్ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకపోవటం రెండవది అయింది. వాటిలో పాల్గొనవద్దని పాన్ అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది.పోతే, చైనా వ్యతిరేక క్వాడ్ కూటమిలో సభ్యత్వం గల భారతదేశం, ఈ సంవత్సరం చివరిలో ఢిల్లీలో జరగవలసిన ఆ సంస్థ సమావేశాలను యథావిధిగా నిర్వహిస్తున్న తప్ప, తియాన్‌జిన్ దృష్టా మానుకోవటం లేదు. అదే ధోరణిలో బ్రెజిల్ ఆధ్వర్యాన రెండు రోజుల క్రితం జరిగిన బ్రిక్స్ ఆన్‌లైన్ సమావేశాలలో మోడీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. దీని అర్థం బ్రిక్స్‌కు వ్యతిరేకమని ఎంతమాత్రం కాదు. కాని, దౌత్య వ్యవహారాలలో చిన్నచిన్న వాటికి, సందర్భాన్ని బట్టి చిన్నచిన్న అర్థాలైనా ఉంటాయి. తియాన్ జిన్‌తో అలక వహించిన అమెరికా అధ్యక్షుడిని కాస్త మెత్తబరిచేందుకు ఇదొక చర్య అయినా ఆశ్చర్యపడనక్కర లేదు. మరొక వైపు అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో, వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్‌లు తియాన్ జిన్ సమావేశాల తర్వాత ఇండియాపై సుంకాలు, వాణిజ్య ఒప్పందపు చర్చల విషయమై ధూర్తంగా, అవమానకరంగా మాట్లాడినా, మామూలుగానైతే ఆగ్రహంగా స్పందించవలసిన భారత అధికారులు ఆ అంశాలపై చర్చలు కొనసాగుతాయని మాత్రమే అనటం గమనించదగ్గది.ఈ విషయాలన్నీ చెప్పేదేమిటి? అమెరికా వైపు చూసినపుడు భారత ప్రభుత్వం తన ఇంతకాలపు వ్యూహాత్మక సంబంధాన్ని, సంయమనాన్ని, సమతులనాన్ని వదలుకోలేదు. కొన్ని సమస్యలు ఎదురవుతుండటం నిజమే అయినా వాటిని దీర్ఘకాల ప్రయోజనాల కోసం భరిస్తూనే ఉండదలచింది తప్ప వ్యూహాన్ని మౌలికంగా మార్చుకోదలచలేదు. అది తన స్వేచ్ఛాయుత వ్యూహంలో ఇంత వరకు వలెనే ఇకముందు కూడా భాగంగా కొనసాగుతుంది. వాస్తవికంగా మాట్లాడాలంటే అమెరికా, రష్యా, చైనాల స్థాయిలో భారతదేశం అగ్రరాజ్యం కానందున, అవసరాలు రెండు పక్షాలతో ఉంటాయి. గనుక, అదే సరైన వ్యూహమవుతుంది. అందువల్లనే, ట్రంప్ టారిఫ్‌లు, తియాన్‌జిన్ సమావేశాలకు ముందు నాటి విధానాలనే ఇప్పటికీ పాటించగలమని చూపుతున్నారు.రెండవ వైపున కనిపిస్తున్నదేమిటి? మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, తిరిగి దేశ ప్రయోజనాల కోసం బహుళ ధ్రువ ప్రపంచంపట్ల ఇంతవరకు కన్నా ఎక్కువ మొగ్గుచూపటం. అది తియాన్‌జిన్‌లో స్పష్టంగా కనిపించింది. పైన అనుకున్నట్లు, భారత దేశం రష్యా, చైనాలతో పోల్చగల అగ్రరాజ్యం ఇంకా కాలేదు గనుక, బహుళ ధ్రువం వైపు ఆ రెండింటిస్థాయిలో మొగ్గటం ప్రస్తుతానికి సాధ్యం కాదు. బ్రిక్స్‌లో ఎస్‌సిఒలలో చేరిన మరే వర్ధమాన దేశానికి కూడా అది వీలు కానిది. కనుకనే అందరూ సమతులనం పాటిస్తున్నారు. అదే సమయంలో బహుళ ధ్రువం వైపు ఇండియా వలెనే వీరందరి మొగ్గ క్రమంగా పెరుగుతున్నది. ఈ విధమైన పరిణామాల కారణంగానే అమెరికా అధ్యక్షుడు, తన అధికారులలో తియాన్‌జిన్ దరిమిలా గతంలో లేని కొత్త ఆందోళనలు కనిపిస్తున్నాయి. భారతదేశం విషయానికి వస్తే, మొదట చెప్పుకున్నట్లు, తన ప్రయోజనాల ప్రకారం స్వేచ్ఛాయుత విదేశాంగ విధాన వ్యూహం కొనసాగుతున్నది. కాకపోతే, బహుళ ధ్రువం వైపు మరింత మొగ్గతో. ఆమేకు బ్రిక్స్, ఎస్‌సిఒ వేదికలుగా జరిగిందేమిటనే చర్చ విస్తృతంగా జరిగినందున ఇక్కడ మళ్లీ చెప్పనక్కరలేదు.ఇపుడు రష్యాను చైనాకు కోల్పోవడమంటూ ట్రంప్ చేసిన చిత్రమైన వ్యాఖ్యను చూద్దాము. అందులో ఆశ్చర్యమేమీ లేదు. అమెరికా అంచనాల ప్రకారం వారికి ప్రపంచంలో ఆర్థికంగా, సైనికంగా, రాజకీయంగా అంతిమమైన సవాలుగా నిలిచేది చైనా మాత్రమే. దానిని నియంత్రించి తమ ఆధిపత్యాన్ని ఏకధ్రువ ప్రపంచాన్ని నిలబెట్టుకోవాలంటే వీలైనన్ని దేశాలను, ముఖ్యంగా చైనా ఇరుగు పొరుగు వాటిని, పసిఫిక్ మహా సముద్రంలోని వాటిని తమ వెంట చేర్చుకోవాలి. అందులో భాగంగా రష్యాను సైతం కొంత ఆలస్యంగానైనా తమవైపు తిప్పుకోవాలన్నది అమెరికన్ నాయకులు, థింక్ ట్యాంక్‌లు తమకు తాము నూరిపోసుకుంటున్న విషయం. ఉక్రెయిన్ యుద్ధంలో ట్రంప్ రష్యా చూపుతున్న సానుభూతుల వెనుక ఈ దీర్ఘకాలిక ఆలోచనలు ఉన్నాయన్నది ఒక అంచనా. లేనిదే, ట్రంప్ నోటి వెంట ఇటువంటి అనూహ్యమైన మాట రాగల అవకాశంలేదు. కాని అది నెరవేరగల అవకాశం కూడా కనిపించదన్నది వేరే విషయం.ఈ ధోరణులకు కొనసాగింపు మరొకసారి గత రెండు రోజులలో కన్పించింది. ప్రధాని మోడీ యథా ప్రకారం సంయమన పూర్వకంగా మాట్లాడగా, ట్రంప్ కూడా తన ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూనే ఉండటం గమనించదగ్గది. ఇండియా తమకు ఇప్పటికీ మిత్రదేశమని, మోడీ తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు అన్న దానికి స్పందనగా ప్రధానమంత్రి, తమ రెండు దేశాలు సహజ మిత్రులని ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న నష్టాలు, తెస్తున్న తీవ్రమైన ఒత్తిడులు కనిపిస్తూనే ఉన్నా, అమెరికాతో పోల్చినపుడు బలహీనమైన దేశం అయినందున మోడీ ఈ విధమైన దౌత్యధోరణిని పాటించక తప్పదు. పైగా రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందపు చర్చలు కొనసాగుతున్నాయి. అవి ఈ సంవత్సరం చివరి వరకు ముగిసేదీ లేనిదీ చెప్పలేము గాని, ముఖ్యంగా వ్యవసాయం, పాడి, మత్స రంగాలను అమెరికా బారినుంచి కాపాడాలన్నది ప్రభుత్వ ప్రయాస. ఈ విధమైన మోడీ మాటలు తియాన్‌జిన్ ధోరణికి భిన్నంగా తోచవచ్చు. కాని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నపుడు అట్లా భావించలేము. బ్రిక్స్, ఎస్‌సిఒలు వేదికలుగా వర్ధమాన దేశాలు ఇప్పటికిపుడు బహుళ ధ్రువ ప్రపంచంలోకి ప్రవేశించబోవటం లేదు. అది క్రమక్రమంగా చేరుకోవలసిన లక్ష్యం. అందుకోసం వర్తమాన వాస్తవాలను విస్మరించలేము.అదిగాక, రక్షణ, ఆర్థికపరమైన, సైద్ధాంతికమైన ఇతర అవసరాలను బట్టి కూడా అమెరికాతో మైత్రిని కొనసాగించక తప్పదు.వైరుధ్యాలమయంగా కొనసాగుతున్నది అమెరికా అధ్యక్షుని ధోరణి మాత్రమే. తిరిగి ఈ రెండు రోజులలోనూ ఆయన ఒకవైపు భారతదేశం గురించి, మోడీ గురించి పైన ప్రస్తావించిన మాటలు అంటూనే, మరొక వైపు తన వాణిజ్య సలహాదారు నవారో ద్వారా, ఇతర అధికారుల ద్వారా అసభ్యకరమైన భాషలో హెచ్చరికలు జారీ చేయించటం మానుకోలేదు. భారతదేశం చివరకు చచ్చినట్లు వచ్చి తమతో ఒప్పందం చేసుకోగలదంటూ మాట్లాడారువారు. ఇది ఒకటి కాగా, రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు కొనసాగిస్తున్న ఇండియాపై సుంకాలను 100 శాతానికి పెంచుదామంటూ యూరోపియన్ దేశాలను రెచ్చ గొడుతున్నారు. దీనిని బట్టి గ్రహించవలసిందేమంటే, ఇండియా ఒక వర్ధమాన దేశం గనుక సంయమన ధోరణిని చూపవలసివస్తుండగా, అమెరికా తన అగ్రదేశపు దురహంకారంతో ఇతరులను తాను చెప్పినట్లు చేయించే ఆధిపత్య వైఖరిని ప్రదర్శిస్తున్నదన్నమాట

# యూరియా కొరత పాలకుల సృష్టి!

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేద్యానికి యూరియా కీలకంగా మారింది. పైరు ఎదుగుదలకు యూరియా తప్పనిసరిగా వేయాలి. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్ సేద్యం చివరి దశకు వచ్చింది ప్రారంభంలోనే పొలంపై యూరియా చల్లాలి. రైతులు ప్రాథమిక పరపతి సంఘాలకు, ఎరువుల షాపులకు వెళ్తే యూరియా లేదనే మాట వస్తున్నది. దాంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యూరియా చల్లకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)వద్ద, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. పనులు మానుకుని వర్షానికి, ఎండలకు తట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిలబడ లేక వరుసలో చెప్పులుపెట్టి సేద తీరుతున్నారు. తెలంగాణ కోటి 32 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనాగా ఉంది. అందులో 62.46 లక్షల ఎకరాల్లో వరి సేద్యం చేస్తున్నారు. 48.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కంది 6.69 లక్షల, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల్లో రైతు సేద్యం ఉంది.ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర 9.8 లక్షల యూరియా కేటాయించింది. 2025 ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. కేంద్రం నుంచి ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60 లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. రెండు ప్రభుత్వాలు ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. యూరియా కొరత తీవ్రమైన తర్వాత మాత్రమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాదికారులతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఎక్కువగా దొడ్డ యూరియాను రైతులు వినియోగిస్తారు. దొడ్డ యూరియాను ఎప్పుడూ అధికారులు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. నేడు పిఎసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) లకే కాకుండా ఇతర సంస్థలకు కూడా కేటాయిస్తున్నారు. జిల్లాలకు వచ్చే యూరియాలో 60% పిఎసి ఎస్‌లకు, 40% ఆయా కంపెనీల ఏజన్సీలు కలిగిన ప్రైవేట్ సంస్థలకూ కేటాయిస్తున్నారు. ఫలితంగా పిఎసిఎస్ లకు రావాల్సిన యూరియా తగ్గి రైతులకు సరిపోను యూరియా లభించటం లేదు. అగ్రి రైతు సేవా కేంద్రం, ఎన్‌డిసిఎం ఎస్ (డిస్ట్రిక్ కస్టమర్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ఫార్మర్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో యూరియా కొనుగోలుతోపాటు ఇతర పురుగు మందులను లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఇది రైతుకు అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రతి సారి కంటెయినర్ రాగానే ఒక్కో షాపు నుంచి 15 నుంచి 20 వేలు తీసుకుని వారికే అధికారులు కేటాయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. గత సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. 2024 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ సంవత్సరం 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. తగ్గింపు 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది 49,485 టన్నులు మాత్రమే. తాజా 53 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కేటాయించినట్లు కూటమి ప్రభుత్వ చెప్పటం దాని వంచనకు నిదర్శనం. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడ. 53 వేల కేటాయింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది.మిగతా యూరియా విషయం కేంద్రం ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా యూరియా కోత 10% ఉండగా, రాష్ట్రంలో 25%గా ఉంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్నది. సెప్టెంబర్ 9 నాటికి 22 జిల్లాల్లో యూరియా కొరత ఏర్పడింది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి కూడా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను కేంద్రంనుంచి తెచ్చుకోలేకపోవటం చంద్రబాబు కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. దేశపాలకులు అధికారం చేపట్టి 78 సంవత్సరాలైనా వ్యవసాయ అవసరాలకు సరిపోను యూరియా ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. దేశంలో 32 యూనిట్లలో యూరియా ఉత్పత్తి జరుగుతున్నది. 2023- 24లో 283 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇది దేశ అవసరాలకు సరిపోక లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాము. 2021 -22లో 6.52 మిలియన్ డాలర్ల విలువైన 10.16 మిలియన్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 2022- 23లో 10 మిలియన్ టన్నులు, 2023 -24లో 7 మిలియన్ టన్నుల యూరియా మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకుంది.ప్రధానంగా చైనా, సౌదీ అరేబియా, ఒమన్, ఈజిప్టు, ఉక్రెయిన్, ఖతార్ నుండి దిగుమతి జరుగుతున్నది. యూరియా సబ్సిడీని తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం యూరియాను 10% తగ్గుదలను సృష్టించింది. ఈ సంవత్సరం చైనా నుండి యూరియా దిగుమతి జరగలేదు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఆగస్టు 1,2025 నాటికి దేశంలో 37.19లక్షల టన్నుల యూరియా నిల్వఉంది. గత సంవత్సరం కన్నా 49.24 లక్షల టన్నులు తక్కువ. ఉత్పత్తి, నిల్వతగ్గటంతో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కేటాయింపుల్లో మోడీ ప్రభుత్వం తగ్గింపులు చేస్తున్నది. దాని ఫలితమే తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని రైతాంగం గ్రహించి, రైతులకు కావాల్సిన యూరియా తక్షణమే సప్లయ్ చేయాలని, కొత్త యూరియా యూనిట్లను నెలకొల్పి యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని, ప్రైవేట్ సంస్థలకు యూరియా కేటాయింపులు చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యమ బాటపట్టాలి.

# మన పలుకుబడికి పట్టం



తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు.

ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు తలలు పండిన వారి అనుభవరాశిని కాచి, వడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి, ప్రాణధాతువుల వంటివి అంటారు యశోదారెడ్డి.

తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు. గ్రామాల్లో, పట్టణాల్లో వేగవంతంగా వచ్చిన మార్పులు, కుటుంబాల్లో వాటి భావజాలాల్లో వాటి ప్రభావాలూ, తదనుగుణంగా వచ్చిన మార్పులనూ గుర్తించిన ఆమె వాటన్నింటిని తన కథల్లో ప్రస్ఫుటింపజేస్తూ ప్రస్తావించారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 1929 ఆగష్టు 8న మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి కత్తి కాశిరెడ్డి, తల్లి సరస్వతమ్మ. గ్రామంలో అందరూ ఆమెను ఎచ్చా, ఎచ్చమ్మా అని పిలిచేవారట.

తెలుగు నుడికారాన్ని గురించి ఈ తెలంగాణ భాషా ప్రేమికురాలు ఏమంటారంటే 'ఇప్పటి మన వ్యవహార భాష సామెతల సొంపును, నుడికారపు సొగసును, జాతీయపు బిగువును కోల్పోయి కేవలం అభిప్రాయ ప్రకటనకు ఉపకరణ రూపంలో యాంత్రికంగా మారింది. ఈ స్థితి అనేక భాషల ప్రభావంతో సంభవించిన దారిద్ర్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ అసలు సిసలైన తెలుగు భాషా రుచిని ఆస్వాదించ దలిచితే తెలంగాణపు తెలుగును చదవండి, వినండి' అంటారు.

తెలంగాణ తొలితరం కథ రచయిత్రి యశోదారెడ్డి స్థానం తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనది. తన బాల్య జీవిత ప్రభావం వల్ల యశోదమ్మకు గ్రామీణ, యాస, భాషలపైన పూర్తి మక్కువ ఏర్పడింది. యశోదమ్మ నుంచి 'ఎచ్చమ్మ'గా మారిపోయిన ఆ పల్లె కోయిల దగ్గరున్న అతిపెద్ద ఆయుధం కలం. ఆ కలం నిండా మధు రమైన తెలుగు పదబంధాలు, జాతీయాలు, నుడికారాలు, సామెతలు, పలుకుబడులు, కతలు. సహజమైన జీవిత దృశ్యాలు, ఘటనలు, అనుభవాలను చిక్కనైన భాషా సొగసులతో పొదిగి కథా రచన గావించిన రచయిత్రి యశోదమ్మ. ఇప్పటికే చాలా వరకు జన వ్యవహారంలో నుంచి తొలిగి ఎక్కడో కొన ఊపిరితో ఉన్న పలుకుబడి ఊపిరిపోకుండా కాపాడేందుకు 'ఎచ్చమ్మకతలు' కథల సంపుటిని తీసుకువచ్చారు.అందుకొరకు 'నీ,నా' భేదాలను మాని విశాల దృక్పథంతో, సమదృష్టితో పరిశీలించగలరని మనవి అంటూ 'ఎచ్చమ్మకతలు' కథా సంపుటికి తమ మనసులోని మాటను 'నా మాట' రూపంలో తెలిపారు యశోదారెడ్డి. దీనిలోని కతలను 1950లో దక్కన్ రేడియోలో 'మహాలక్ష్మి ముచ్చట్లు'గా ఆమె వినిపించారు. ఈ కతలలో నుంచి మచ్చుకు రెండు కతల సారాంశాన్ని పరిశీలిద్దాం.

'కాలం చెప్పిన తీర్పు' : ఈ కథ గ్రామంలో ఒక 'దొర వ్యవస్థ'. గ్రామంలో గోవిందు, అతని భార్య వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వారి కొడుకు ఎలమంద, కోడలు బీమమ్మ వారి కొడుకు కోదండం.వారందరికీ దొర కుటుంబం కలిగించిన ఇబ్బందులతో పాటు నిబద్ధతతో, శ్రమతత్వంతో బీమమ్మ కుటుంబం ఎదిగిన తీరును కండ్ల ముందుంచుతుంది. ఎలమంద పొలం పని చేస్తూ పాముకాటుతో చనిపోతాడు. నర్సయ్య పంతులు మాట మీద బీమమ్మకు కొంత భూమిని ఇచ్చి ఆమె కొడుకు కోదండాన్ని తన కొడుకుతో పాటు చదివిస్తాడు దొర గోపాల్‌రావు.గోపాల్‌రావు గుండెపోటుతో మరణించడంతో పెత్తనం దొరసాని పాపమ్మ చేతికొస్తుంది. ఆమె దృష్టి బీమమ్మ కష్టంతో సాగు చేసుకుంటున్న కూరగాయల తోటపై పడుతుంది. కరణం భార్య అండమ్మ సహాయం తో పాపమ్మ ఆమె గుడిసెనూ, తోటనూ నాశనం చేయిస్తుంది. అంతే కాదు పరీక్షల సమయంలో కోదండాన్ని పిలిపించి అతని చదువును చెడగొట్టాలనుకుంటుంది.అది తెలిసి భీమమ్మ దొరసానిని ఛీత్కరించుకుంటుంది.

కొన్నేండ్లు గడిచాక ఆగష్టు15న ఆ ఊరిలో జెండావిష్కరణ బాధ్యత కొత్తగా వచ్చిన డిప్యూటీ కలెక్టర్ కోదండంపై పడుతుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆ ఊరికి వచ్చిన కోదండం ముందుగా బీమమ్మకు, నర్సయ్య పం తులు కాళ్ళకు దండం పెట్టి, తనకు వేసిన దండ తీసి ... టికి పోయి ఆయన ఫొటోకు వేస్తాడు. ఆ సంఘటన చూసిన పాపమ్మ తాను ఒక హీనమైన ప్రాణిగా భావించుకుంటుంది. పెద్ద దొర రాసిచ్చిపోయిన భూమి పట్టా కాగితాలను దొరసాని చేతిలో పెట్టి 'అమ్మా మ నుషుల్ని మనుషుల్లా చూడడం నేర్చుకోండి. కాలం మారింది. వెనకటి జులుం చెల్లదు, ఎద మెత్తన మంచిది. అని దండం పెట్టి తన వాహనం లో తల్లిని, నర్సయ్య పంతులునూ తీసుకొని వెళ్ళిపోతాడు కోదండం. ఈ కథలో కాల మే తీర్పు చెప్తుంది.

దొరా నన్ను అమ్ముకోకు : ఈ కథ ఊరిలో మంచిగా బతుకుతున్న పరమేశం, అతని భార్య సీతమ్మ, దోస్తుగా వచ్చి సీతమ్మపై కన్నేసి పరమేశం జీవితాన్ని తప్పుదారి పట్టించ జూసిన ఒక దుర్మార్గుడి చుట్టూ అల్లిన కథ. దోస్తు మాటలతో ప్రభావితుడైన పరమేశం తన వేషాన్నీ, పద్ధతులనూ మార్చుకుంటాడు. సీతమ్మను అంతగా పట్టించుకోడు. అయినా అతని తప్పిదాలన్నీ మరచి సీతమ్మ భర్తను ప్రేమిస్తూనే ఉంటుంది. ఆహారపు అలవాట్లతో సహా జీవన విధానాన్ని మార్చేసిన ఆ దోస్తు పలు ప్రలోభాలతో పరమేశంను ఏమార్చే ప్రయత్నం చేస్తాడు. 'గుడికుప్ప' దగ్గర రోడ్డు ప్రారంభోత్సవానికి మినిష్టరును ఆహ్వానిస్తారు. ఆ సందర్భంగా అక్కడ మినిష్టర్‌కు, ఇతర అధికారులకూ సీతమ్మ చేసిన వంటలు బాగా నచ్చుతాయి. పరమేశాన్ని దగ్గరకు పిలిచి 'సూడు పరమే శం నీవు అదృష్టవంతుడివి. సీతమ్మ నీకు పెండ్లామైంది. ఆ తల్లి అసొంటి చేదోడు ఉండంగ నీకేం కొదువయ్య ! అన్ని ఏర్పాట్లు బందోబస్తుగనె నడ్సినవి' అంటూ సెబా సు పలికి వెళ్తాడు. మిగిలిన వాళ్లకు తిండి తిప్పలు చూ స్కోటంలో మునిగిపోయిన పరమేశం దోస్తు కోసం వెతుకుతాడు. ఆ సమయంలో పరమేశంకు అతని భార్య సీత గుర్తొస్తుంది. ఏదో తప్పు చేస్తున్నట్లనిపిస్తుంది. ఈ పూట కు సీత నేను కల్సి భోజనం చేస్తం అనుకుంటూ ఇంట్లోకి పోతుంటే సీతతో అసభ్యంగా మాట్లాడుతున్న దోస్తు గొం తు వినిపిస్తుంది. ఆ క్షణంలోనే వచ్చిన పరమేశంను జూసిన సీత తన సేయి వట్టిన ఆ దోస్తును గజ్జికుక్కను చూసి సీదరించుకుని, పురుగును దుల్పరిచ్చినట్టు దుల్పరిచ్చి నీకెంత ధైర్నంరా? అనుకుంటూ ఇడిపిచ్చుకొని పరమేశాన్ని అల్కుకుంట దొరా! నన్నుగూడ అమ్ముకోకు అంటుంది. దోస్తును నిప్పులొలుకుతున్న చూపు జూస్తా డు పరమేశం. ఆ సూపును తట్టుకోలేని దోస్తు జారుకుంటాడు. తప్పు తెలుసుకున్న పరమేశం 'సీతా.. చచ్చిన పామును కొట్టకు' అంటూ పశ్చాత్తాపంతో సీతతో లోపలికి నడుస్తాడు. ఈ కథల్లోని సంభాషణలన్నీ తెలంగాణ భాష, యాసల సంస్కృతికి అద్దం పడతాయి. అనితరసాధ్యమైన కథారచన, శైలి, ఇతివృత్తం, రూప నిర్మా ణం, భాషాధారలన్నీ కూడా యశోదారెడ్డి ప్రత్యేక లక్షణాలు. కథలన్నీ సానుకూల మార్పును కోరుకునేవే. ఆలోచింపజేసేవే. తెలంగాణ భాష, యాస పట్ల ప్రే మను మమకారాన్ని కలిగించేవే. అసలు సిసలైన భాషతో, యాస తో కూడిన యశోదమ్మ సాహిత్యాన్ని, తెలుగు భాషా రుచి ని ఆస్వాదిద్దాం. 'నాకు సాధ్యమైనంత వరకు రేడియో ప్రసంగాల ద్వారా ఈ మాట తీపిని ప్రసారం చేయడం జరిగింది. మా ఊరి ముచ్చట్లు తర్వాత ఇది రెండో కథా సంపుటి. యాస ముసుగులో దాగిన ఆణిముత్యాలను ఏరి తెలుగు సాహితీ సుందరిని అలంకరిస్తారనే ఆశతో ఈ కృషి చేయడం జరిగింది' అన్న మన యశోదమ్మ ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకుని, అక్కున చేర్చుకుందాం.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా
పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది
కదా!



మత ఘర్షణలతో మారణహోమం
చెప్పేది ప్రజాస్వామ్య నీతులు...
చేసేది ధనస్వామ్య చేతలు
భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి
జీవిస్తున్న మతాల మధ్య మత ఘర్షణలు..
మారణహోమం సృష్టించటానికి
లౌకిక భారతదేశాన్ని 'హిందుత్వ' రాష్ట్రంగా
మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ పథకం
'ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం' పేరుతో
ముస్లింలను ఒంటరి చేయటమే అసలు కుట్ర
దానికి ఆయుధం యుసిసినే
మత విశ్వాసాలు.. సామాజిక న్యాయం,
జీవనశైలి, సాంస్కృతిక విభేదాలతో
వ్యక్తిగత చట్టాలు, హక్కులు,
కుటుంబ సంబంధాల నిర్ణయం
వాటి విచ్ఛిన్నానికే కేంద్రం కంకణం
అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం
కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే లక్ష్యం
ఏకరూప పౌరస్మృతి కోసమే ఆరాటం
ఆర్‌ఎస్‌ఎస్ ప్రణాళికతో వచ్చే ఎన్నికలే లక్ష్యం

# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం



జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం. కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే.అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడఎ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్ములుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది.

ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది.

'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి.ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గీన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం

**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.



ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



‘భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది’ అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

‘ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చొనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం’
(‘ఉరితాడు’ ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ొా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

‘చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్ధాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేప్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది’
(‘చాలా ఒకట్లుండేవి’ ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేప్రాలు%ొా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

# శ్రీసాయినాథుని మార్గనిర్దేశనం



సబ్‌కా మాలిక్ ఏక్.. అంటే అందరి ప్రభువు ఒక్కరే అని గొప్ప సిద్ధాంతం ప్రబోధించారు షిరిడీ సాయిబాబా. ఆయన్ని పూజించడానికి%ొా%ఎలాంటి నియమాలు అవసరంలేదు. నిర్మలమైన మనస్సుతో పూజించినవారిని కరుణిస్తానని ఆయనే స్వయంగా చెప్పారు. సాయిబాబాను గురువు, సాధువు, ఫకీరు అని ప్రియంగా పిలుచుకుంటారు భక్తులు. కుల, మతాలకతీతంగా అందరూ సమానులు అని ప్రబో ధించారు సాయినాథుడు. అందుకే ఆయన్ను ము స్లింలు, హిందువులు పూజిస్తారు. మసీదులో నివ సించిన సాయినాథుడు గుడిలో సమాధి అవడమే అందుకు నిదర్శనం.సాయినాథుడు గోధుమలను విసిరి ఆ పిండిని ఊరి పొలిమేరల్లో జల్లించి ఊరి నుంచి కలరా వ్యాధి ని తరిమివేసారు. నీటితో దీపాలు వెలిగించారు. భక్తు ల పాపకర్మలను తానే స్వయంగా కడిగేసేవారు. తన ను ఆశ్రయించిన భక్తులను ఎల్లవేళలా కాపాడే వారు. కోర్కెలు తీర్చేవారు. తన చెంతకు వచ్చినవారికి వారి కి ఇష్టమైన దేవుడి రూపంలో కనిపించేవారు. ఇలా ఎన్నో%ొా% ఎన్నెన్నో మహిమలను చూపేవారు. అయి నా కూడా సద్గురు సాయి తాను దైవం అని ఎప్పుడూ ఎక్కడా చెప్పలేదు. తనను దైవంగా కొలిచే భక్తులతో ఆయన ఎప్పుడూ తాను దైవాన్ని కాదని, తనను కేవ లం గురువుగానే భావించాలని చెప్పేవారు. ఈ జగ త్తులో దైవానికి మించినది ఏదీ లేదని భక్తులకు బోధించేవారు సాయినాథులు. అయినా ఆయనతో కలిసి జీవించినవారు సాయిబాబా సాక్షాత్తు దైవ స్వరూపులని, ఆయన సద్గురువు మాత్రమేకాదని ఆయన లీలలు సాక్షాత్తు చూశామని విశ్వసించారు.అంతేకాదు భగవంతుడిని ఏవిధంగా ఆరాధిం చాలి. భగవంతుడి పట్ల వినయ విధేయులుగా ఎలా ఉండాలో తానే స్వయంగా ఆచరించి భక్తులకు మార్గ నిర్దేశం చేశారు సాయిబాబా. సాయిబాబా తన భక్తుల కు రెండు నియమాలు తప్పకుండా పాటించాలని ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. అవి శ్రద్ధ- సబూరి. ఈ రెండు లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవరుచుకో వాలని సూచించా రు. శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, దీక్ష అని, సబూరి అంటే ఓర్పు, సాధన అని సందేశమి చ్చారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా శ్రద్ధ, సబూ రి వుంటే వాటిని పరిష్కరించుకోగలుగుతారని చెప్పే వారు. భగవంతుడు సృష్టించిన జీవరాశులన్నీ సమానమే అని చెప్పడానికి, ప్రతి దానిలో తాను ఉన్నానని చాటి చెప్పడానికి భక్తులకు ఎన్నో నిదర్శనా లు చూపించేవారు. ఏదో అవినాభావ సంబంధం ఉంటేనే ఒకర్ని ఒకరు కలుసుకుంటారు. ప్రత్యక్ష లే దా పరోక్ష సంబంధం లేకుంటే ఒకరి దగ్గరకు ఇంకొక రు రారు. కనుక అలా వచ్చిన వ్యక్తులు లేదా జంతువు లు కానీ మీ వద్దకు వస్తే నిర్దాక్షిణ్యంగా వాటిని తరిమి వేయకండి. మన వద్దకు వచ్చినవారిని ప్రేమతో ఆద రించాలి.

# నారద ముని సంతానం



ఆబాల గోపాలానికీ తెలిసిన మునిపుంగవుడు నారదుడు. ఎల్లవేళలా నారాయణ నారాయణ అనే మంత్రం జపిస్తూ లోకాలన్నీ తిరుగుతాడు. సనాతన ధర్మ సంప్రదాయంలో మనిషి. మనీషిగా, మహాత్మ్ముడుగా ఉన్నతిని అందుకొని ముముక్షువుగా పరమప దంచేరి మహర్షిగా దైవత్వాన్ని పొందుతాడు. ఆజన్మ బ్రహ్మచారి అయిన నారదుడు బ్రహ్మదేవుని మానస పుత్రుడు. విష్ణు భక్తుడు. పరమశివుని ప్రియశిష్యుడు. పద్నాలుగు లోకాలను ఇచ్ఛామాత్రంగా చుట్టిరాగల బ్రహ్మర్షి. ఆధ్యాత్మిక సాధనలో ఆయనకు ఆయనే సాటి. ఎలాంటి సంసార సంబంధమైన సమస్యలు లేకుండా ఎంతో హాయిగా తిరిగే ఆయనకు ఓ రోజు విచిత్రమైన కోరిక కలిగింది. భూలోకంలో భవసాగరా న్ని దర్శించాలన్న ఆసక్తి కలిగి విష్ణుమూర్తి దగ్గరకు వెళ్ళాడు. సంసారం మాయ అంటారు కదా! అదేంటో తెలుసుకోవాలని ఉందని తన కోరికను విష్ణుమూర్తికి తెలియజేస్తాడు. భూలోకంలో ఒక కొలను (కాకినాడ దగ్గర, సర్పవరం భావనారాయణ గుడి ఎదురుగా వున్న తటాకము) చూపించి అందులో స్నా నం చేసి రమ్మంటాడు మహావిష్ణు.

సరేనంటూ వెంటనే వెళ్ళి అందులో దిగి స్నానం చేసి వచ్చేసరికి, నారదుడు ఒక స్త్రీగా మారి, పూర్వజన్మ జ్ఞానాన్ని కోల్పోతాడు. అంతలో అటుగా వచ్చిన ఒక రాజు, స్త్రీ రూపంలో వున్న నారదుడిని చూసి మోహం చి ఆమెను వివాహము చేసుకుంటాడు. సంసార బం ధాల్లో చిక్కుకుంటాడు. వీరికి 60 మంది సంతానం కలుగుతా రు. కొన్నేళ్ళ తరువాత శత్రువులతో జరిగిన యుద్ధములో, రాజు తన 60 మంది పుత్రులతో సహా మరణిస్తారు. స్త్రీ రూపంలో వున్న నారదుడు అంతు లేని దు:ఖానికి గురవుతాడు. మరణించిన వారికి ఉత్తర క్రియలు జరిపించి తరువాత తాను పూర్వం స్నానం చేసిన కొలనులో స్నానం చేయడంతో, అతనికి స్త్రీ రూపం పోతుంది. అయి నాపుత్రులు యుద్ధంలో మరణిం చిన దు:ఖము నుంచి తేరు కోలేకపోతాడు. అప్పుడు విష్ణువు ప్రత్యక్షమై, ఇదంతా తన మాయ వల్ల జరిగిందని చెపుతాడు. నారదుడి సంతానం పేరు శాశ్వ తంగా నిలిచి వుండేలా వారు పేర్లే కాలప్రమా ణాలుగా మారి, సంవత్సరం పేర్లుగా మారుతా యని వరమిచ్చాడు. అలా నారదుడి సంతానమైన ప్రభవ, విభవ, శుక్ల , ప్రమోద, ప్రజాపతి, అంగీరస, శ్రీముఖ, భావ, యువ, ధాత, ఈశ్వర%ొా% ఇలా 60మంది పుత్రుల 60 మంది పేర్లే ఇప్పుడు మనం వుపయోగిస్తున్న సంవ

# భక్తి అనేది ఓ మధురమైన భావన

**భగవంతుడి కోసం తన అనుకున్న సర్వస్వాన్నీ అర్పించటమే భక్తి. నిజమైన భక్తి అనుభవైకవేద్యమైనదే తప్ప ఇదీ అని చెప్పగలిగేది కాదు. అందుకే నిజమైన భక్తుడు నిరంతరం సాధన చేస్తూనే ఉంటాడు.**



భగవంతుడిని ప్రేమించడం భక్తికి తార్కాణం. ఆయన కోసం అశ్రులు చాచడం, ఆరాట పడటం, ఏడ్వటం, బాధ పడటం అన్నీ భక్తికి నిదర్శనాలే. భగవంతుడికి అన్నీ అర్పించడమే భక్తి. కలిమి లేముల్లో, సుఖదుఃఖాల్లో ఒకటేమిటి ప్రతిస్థితిలో, ప్రతి అవస్థలో, అన్ని వ్యవస్థల్లో, అంతటిలో భగవంతుడిని చూడగలగడమే భక్తి. అనుక్షణం అణువణువునా పరమాత్మను హృదయంలో దర్శించడం భక్తి అవుతుంది. భగవంతుడిని అనుభవించటం భక్తి. అనుభవంలోకి తెచ్చుకోవటం భక్తి.

తమ మనస్సుకు నచ్చిన ఇష్టదైవాన్ని ప్రసన్నం చేసుకునేందుకు భక్తులు తమకు తోచిన రీతిలో ప్రార్థిస్తుంటారు. మంత్రాలు పఠిస్తారు. పూజలు, జపాలు చేస్తారు. ఇంకొంతమంది కోరికలు నెరవేరడానికి ఉపవాసాలు ఉంటుంటారు. వ్రతాలు చేస్తుంటారు. ఇవన్నీ భక్తి కలిగిన వారు చేసే వివిధ సాధనా మార్గాలు మాత్రమే. అంతేకానీ పరిపూర్ణ భక్తికి ప్రతీకలు మాత్రం కావు. భగవంతుడిని ఆరాధించే కొద్దిసేపైనా ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా మనసా వాచా కర్మణా భగవంతునిపైనే మనసును లగ్నం చేసి తనను తాను భగవంతుడికి అర్పణ చేసుకోవడమే అసలైన భక్తి అవుతుంది. ఇటువంటి భక్తి అత్యంత అమోఘమైంది. భగవంతుడికి భక్తులను దగ్గర చేసేది ఇటువంటి భక్తి మార్గం మాత్రమే.భగవంతుడిని మనసా స్మరిస్తూ, అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ అని మనల్ని మనం ఆయనకు అర్పించుకోవడమే భక్తి. ఏమీ ఆశించకుండా, కేవలం ఆ సర్వేశ్వరుడిని స్మరించడమే భక్తి. రాముడిపై హనుమంతుడికి ఉండేది భక్తి. శివుడిపై నందీశ్వరునికి ఉండేది భక్తి. గురువుపై శిష్యునికి ఉండేది భక్తి. భగవంతుడి తత్వం తెలుసుకున్న వారికి భక్తి గుండెలోతుల నుంచీ పొంగుకొస్తుంది. ఆయన మీద విశ్వాసం ఉన్న వారు చేసే ప్రతీ పనిలోనూ భక్తి అంతర్లీనంగా ఉంటుంది.భక్తి అంటే భగవంతుని వద్దకు వెళ్లి మన కోర్కెల చిట్టా చదవటం కాదు. ముడుపుల పేరుతో దేవుడితో లావాదేవీలు జరపడం అంతకన్నా కాదు. ఇవన్నీ కేవలం సాధనా మార్గాలు మాత్రమే. కోర్కెల గురించి మాత్రమే సర్వాంతర్యామిని ప్రార్థించాలనుకునేవారికి అసలు భక్తితత్వం బోధపడలేదని తెలుసుకోవాలి. పరమాత్మ సర్వాంతర్యామి. ఆయనకు తెలియనిది లేదు. అలాంటి సర్వవ్యాపకుడికి మన కోర్కెలు తెలిపి, 'ఇదీ నా ఫలానా అవసరం, దాన్ని తీర్చు' అని చెప్పుకోవడం హాస్యాస్పదమే కదా! మనతోపాటు, మన భూత భవిష్యత్ వర్తమాన కాలాల్ని సృష్టించిన ఆ దేవదేవుడికి, మనకు ఏం కావాలో ఏం అక్కర్లేదో తెలియదా..?

భగవంతుడిపై అచంచల విశ్వాసం, నమ్మకం ఉండాలి. మరి భగవంతుడి గురించి ఎలా తెలుసుకోవాలి? ఎవరు చెబుతారు? అనే ప్రశ్న ఉదయించినప్పుడే ఆలోచన, సాధన మొదలవుతాయి. అవే క్రమంగా పరిశోధనగా మారతాయి. నచికేతుడి తండ్రి వాజశ్రవుడు. అతడు విశ్వజిత్ అనే యాగం చేస్తూ అందులో భాగంగా అనేక దానాలు చేస్తుంటాడు. తండ్రి చేస్తున్న దానాల్ని గమనించిన నచికేతుడు 'నాన్నా! నన్ను ఎవరికి దానం చేస్తావు?' అని అడిగాడు. యాగ పనులతో తీరికలే కుండా ఉన్న వాజశ్రవుడు పిల్లవాడి మాటలకు విసుగెత్తి 'నిన్ను యముడికి దానం ఇచ్చాను' అన్నాడు. వెంటనే నచికేతుడు తనను తాను సమర్పించు కునేందుకు యముడి వద్దకు వెళ్లాడు.యముడు పిల్లాడిని చూసి ముచ్చటపడి మూడు వరాలు ఇస్తానంటాడు. అందులో ఒక వరంగా బ్రహ్మజ్ఞానం గురించి చెప్పమంటాడు నచికేతుడు. పసిబాలుడు ఊహిం చని వరం కోరేసరికి ఆశ్చర్యపోతాడు యముడు. అనేక ఆశలు చూపించి అతని దృష్టి మరల్చాలని చూస్తాడు. కానీ, నచికేతుడు దేనికీ లొంగడు. తన ప్రశ్నకు సమాధానం కావాలని పట్టుబడతాడు. బాలుడి పట్టుదలకు సంతోషించిన యముడు అతడికి బ్రహ్మజ్ఞానం బోధిస్తాడు. అదే కఠోపనిష త్తుగా అవతరించి అందరికీ ఆత్మజ్ఞానాన్ని అందిస్తున్నది. ఇలా తెలుసుకో వాలన్న తపన ప్రశ్నించిన భక్తుడితోపాటు మనందరినీ తరింపజేసింది. భగవంతుని పొందడానికి భాగవతంలో శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మని వేదనం ఇలా తొమ్మిది రకాల మార్గాలు సూచించారు. ఇవే నవవిధ భక్తిమార్గాలుగా ప్రసిద్ధి. ఏ మార్గాన్ని ఎంచుకున్నా అంతిమంగా భగవం తుడి అనుగ్రహం లభిస్తుంది. నిర్మలమైన భక్తికి భగవంతుడి అందదండలు ఉంటాయి. నిశ్చలమైన భక్తుడికి స్వామి కటాక్షం తప్పకుండా సిద్ధిస్తుంది.

### దేవుణ్ని ప్రశ్నిస్తే?

భక్తి ఉన్నంత మాత్రాన ప్రశ్నించకూడదనేమీ లేదు. ప్రశ్నకు తగిన సమాధానం దొరికితే భక్తి మరింత పెరుగుతుంది. కార్యకారణ సంబంధాలను విశ్లేషించిన తరువాత ఏర్పడే భక్తిలో గాఢత ఎక్కువగా ఉంటుంది. కొడుకుకు ఏదైనా సందేహం వస్తే తండ్రిని ప్రశ్నిస్తాడు కదా! అనుమానం నివృత్తి చేసుకుంటాడు కదా! మరి జగత్తుకు తండ్రి అయిన దేవుడిని ప్రశ్నిస్తే మాత్రం తప్పేముంది. దేవుడు కూడా తనను నిలదీసే భక్తులను ఎక్కువ అనుగ్రహిస్తాడు. కత్తి పదునుతేలాలి అంటే సానబెట్టాలి. భక్తికీ అంతే! ఆటవికుడైన తిన్నడు పరమశివుడిని అంత తేలిగ్గా నమ్మలేదు. 'అసలు నువ్వెవరు?' అని ప్రశ్నించాడు. 'నీ జాడ ఎక్కడ?' అని నిలదీశాడు. భగవంతుడి జాడను తెలుసుకున్నాకే విశ్వసించాడు. పరమ భక్తుడిగా మారాడు. భాగవతం రాసిన పోతనామాత్యుడు పరమ భాగవతోత్తముడు. అయితేనేం

# హనుమంతుడి పుత్రుడు మకరధ్వజుడు!





వాయుదేవుడి వరంతో అంజనాదేవి, కేసరిలకు జన్మించిన ఆంజనేయస్వామి సాక్షాత్తు పరమశివుని అవతారుడు. ప్రధానంగా రామా యణంలో శ్రీరాముని భక్తుడిగా పేరుగాంచాడు. ఇతర కొన్ని పురాణాలు, ఉపనిషత్తుల ప్రకారం ఆంజనేయస్వామికి భార్య సువర్చలాదేవి వున్న ట్టే ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. కానీ ఈ విష యం చాలామందికి తెలియదు. ఆంజనేయస్వా మి కొడుకు ఎవరు? అతని జన్మ రహస్యం%ొా% ఆం జనేయస్వామి ఆయన కొడుకును గుర్తించిన వి ధానం అన్నీ అద్భుతంగా జరిగిన సంఘటనలే.

రామాయణ కథ ప్రకారం సీతాదేవిని వెతక డానికి ఆంజనేయస్వామి లంకకు వెళతాడు. సీతాదేవిని అప్పగించమని ఆంజనేయస్వామి చేసిన హితబోధ రావణాసురుడికి నచ్చదు. అత ను సైన్యాన్ని పిలిచి ఆంజనేయుడి తోకకు నిప్పం టించమంటాడు. ఆంజనేయస్వామి నిప్పంటిం చిన తోకతో లంకంతా అంటించాడు. చివరకు లంక నుంచి తిరిగి రాములవారి చెంతకు వెళు తూ సముద్రంలో మునిగి తోకకున్న మంటను ఆర్పుకుని సేదతీరాడు. ఆంజనేయస్వామి సము ద్రంలో మునిగినప్పుడు ఆయన శరీరం నుంచి వెలువడిన ఒక స్వేదబిందువు జలకన్య నోటిలోకి ప్రవేశించడంతో ఆమె గర్భం దాలుస్తుంది. ఈ విషయం గ్రహించిన హనుమంతుడు సముద్రం నుండి బయటకు వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తరువాత పాతాళరాజు మైరా వణుడి భటుల వలలో ఆ జలకన్య చిక్కుతుంది. మైరావణుడికి ఆహారంగా ఆ జలకన్యను భటులు రాజుదగ్గరకు తీసుకువెళతారు. ఈ క్రమంలోనే జలకన్య పొట్టకోసినప్పుడు ఆమె గర్భంలో ఓ వింత శిశువు కనిపిస్తాడు. ఆ శిశువు శరీరం సగ భాగం కోతిని సగభాగం చేపను పోలి ఉంటుంది. ఈవిధంగా రెండు రూపాలు కలిగి ఉన్నటువం టి ఆ జీవికి మకరధ్వజుడు అని నామకరణం చేశారు. మైరావణుడు అతన్ని ద్వారపాలకుడిగా నియమించాడు. మకరధ్వజుడు సాహసోపేత మైన యుద్ధవీరుడు.

రావణాసురుడు రాముడితో యుద్ధంచేసే సమయంలో రామలక్ష్మణులను బంధించి మైరా వణుడి కోటలో బంధించాడు. ఈ విషయం తెలు సుకున్న ఆంజనేయుడు రామలక్ష్మణులను విడి పించడానికి మైరావణపురానికి వెళతాడు. అక్క డ మకరధ్వజునితో హనుమంతుడు తలపడాల్సి న పరిస్థితి తలెత్తుతుంది. ఈ క్రమంలోనే మకర ధ్వజుని బలపరాక్రమాలను చూసి ఆంజనేయ స్వామి విస్మయానికి లోనై నీవు ఎవరి పుత్రుడవు ? అని అడుగుతాడు. మకరధ్వజుడు తాను హను మంతుడు పుత్రుడినని చెప్పగా ఆశ్చర్యపోయిన ఆంజనేయస్వామి తాను బ్రహ్మచారని చెప్తాడు. జరిగిన సంఘటనలన్నిటినీ కళ్లు మూసుకుని తన మనోనేత్రంతో హనుమంతుడు గుర్తుచేసుకు న్నాడు. అప్పుడే అతడికి తన స్వేద బిందువు జల కన్య నోటిలోకి పోవడం ద్వారా మకరధ్వజుడు జన్మించాడని భావించి, అతనిని ఆలింగనం చేసు కొని పరవశించిపోతాడు. మైరావణుని సంహ రించి రామలక్ష్మణులను విడిపిస్తాడు. మకరధ్వ జుడుని పాతాళానికి అధిపతిని చేసి రామలక్ష్మణు లను తీసుకుని వెళ్ళిపోతా డు ఆంజనే యస్వామి.